APTEL 2009/31957

నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

అపరచాణిక్యుడు జనక్ ప్రసాద్ 2లో

బిసి సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి 2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 04-01-2025 | సంపుటి : 15 | సంచిక : 174 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

త్వరలో కేబినెట్ విస్తరణ

- అధికార పార్టీ ఎమ్మెల్యేల మధ్య హోరాహోరీ పోరు
- ఒకే ఒక బెర్త్ కోసం వారిద్దరి మధ్య పోరు
- మరో బెర్త్ కోసం వెలమ సామాజిక వర్గం పోరాటం
- షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన వర్గాల పరిస్థితి ప్రశ్నార్థకం
- మైనారిటీలు సంతోషంగా లేకపోవటంతో బుజ్జగించేందుకు ఎమ్మెల్సీ పదవి
- హోం, హౌసింగ్ విభాగాలకు బలమైన మార్గదర్శకత్వం అవసరం?

చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :
సంక్రాంతి తర్వాత తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరగనున్న నేపథ్యంలోపదవులు దక్కించుకోడా నికి అధికార పార్టీ ఎమ్మెల్యేల మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో 12 మంది మంత్రులు ఉన్నారు. మంత్రివర్గ విస్తరణ తర్వాత మొత్తం మంత్రుల సంఖ్య 18కి పెరగనుంది. ఇందుకు సంబంధించి వివిధ వర్గాల నుండి ఆశావహులు చాలా ఎక్కువగా ఉన్నారు. పదవుల కోసం పలు సామాజిక వర్గాల మధ్య పోటీ నెలకొంది. మంత్రి వర్గ విస్తర-ణలో ఎవరికి పదవి దక్కుతుందా అనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. ప్రతిపక్షాలకు, తెలంగాణ ప్రజలకు ఐక్యత చాటేందుకు అగ్రనేతలు ఐక్యంగా ఉండాలని కాంగ్రెస్ అధిష్టానం కేడర్ కు పిలుపునిచ్చింది.

ఒకే ఒక బెర్త్ కోసం వారిద్దరి మధ్య పోరు?

రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు మంత్రి పదవికి సంబంధించిన పోటీలో ఉన్నారు. ప్రతి ఒక్కరూ కేబినెట్ మంత్రి పదవికి కోసం తమదైన శైలిలో రాజకీయాలు చేస్తున్నారు. అంతర్గత తగాదాల

మిగతా 2వ పేజీలో...

ఆ ఇద్దరు మంత్రులు ఔట్!

- సీఎం రేవంత్ సంచలన నిర్ణయం
- సునీల్ కనుగోలు టీమ్‌తో కలిసి సర్వే
- 20 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగులేదని రిపోర్టు
- దీంతో సర్వే నివేదికల్లో ఏముందన్న టెన్షన్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయింది. ఏడాది పాలనలో మంత్రులు,ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం రేవంత్ నిఘావర్గాలు, సునీల్ కనుగోలు టీమ్తో కలిసి సర్వే తెప్పించుకున్నారని తెలుస్తోంది. అయితే ఈ సర్వేలో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. రేవంత్ కేబినేట్ లోని ఇద్దరు మంత్రులపై జనాలు తీవ్ర అసంతృప్తిలోఉన్నారని రిపోర్టులో వెల్లడైనట్లుగా

మిగతా 2వ పేజీలో...

ట్రిపుల్ ఆర్‌కు భూమి!

- వీలైనంత త్వరగా సేకరించాలని సీఎం ఆదేశం
- నాగ్‌పుర్ నుంచి విజయవాడ కారిడార్‌లో త్వరగా పూర్తి
- అటవీ, ఆర్ అండ్ బి అధికారులతో సమన్వయం
- రెండు శాఖల్లో ఒక్కో అధికారి నియామకం
- ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బిటి రోడ్డు
- రీజినల్ రింగ్ రోడ్డుపై సమీక్షలో సిఎం రేవంత్

హైదరాబాద్ - నీలగిరివార్త :
రీజినల్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ పక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నాగ్‌పుర్ నుంచి విజయవాడ కారిడార్ కోసం జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ పక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.సచివాలయంలో ఆర్ఆర్ఆర్, జాతీయ, రాష్ట్ర రహదారులపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. భూ సేకరణపై అటవీ శాఖ పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అటవీ, ఆర్అండ్‌బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, రెండు శాఖలు ప్రత్యేక అధికారులను నియమించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. రాష్ట్రంలో ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని రోడ్డు వెడల్పు ఉండేలా డిజైన్ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం విడతల వారీగా నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. నాగ్ పూర్-విజయవాడ కారిడార్‌కు సంబంధించి తెలంగాణ జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ పక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అటవీశాఖ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అటవీశాఖ, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని,రెండు శాఖల్లో ఒక్కో అధికారిని ఇందుకు ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. రెండు శాఖలు సమావేశమై సంబంధిత శాఖల పరిధిలోని భూసేకరణ పక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రోడ్డు వెడల్పు ఉండే విధంగా డిజైన్ చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలతో సహా ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు

మిగతా 2వ పేజీలో...

గ్రేటర్ హైదరాబాద్‌లో పక్కాగా మంచినీటి వ్యవస్థ

- రాబోయే 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్లాన్
- ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ సౌకర్యం
- పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రణాళికలు
- జలమండలి బోర్డు సమావేశంలో సిఎం రేవంత్ దిశానిర్దేశం

2లో

నాలెడ్జ్ ఎకానమీలో ఉన్నత స్థితికి ఎదగాలి

- ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలి
- హెచ్ఐసీసీ వేదికగా ప్రపంచ తెలుగు సమాఖ్య వేడుకలు
- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన చంద్రబాబు



హైదరాబాద్- నీలగిరివార్త :
నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలను చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలిసారి ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. 'అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు..శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటే.. అదే తెలుగుజాతి. తెలంగాణ, ఏపీ, ఆస్ట్రేలియా, అమెరికా.. ప్రపంచ నలుమూలల నుంచి ఇక్కడకు వచ్చారు. వివిధ దేశాల సమాఖ్యల అధ్యక్షులు ఇక్కడకు వచ్చారు. నా జీవితంలో ఇది ఎంతో సంతోషకరమైన రోజు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. తెలుగు భాష, సంప్రదాయాలు, సంస్కృతిపై ఇష్టం, గౌరవంతో ప్రపంచ నలుమూలల నుంచి ఈ కార్యక్రమానికి వచ్చారు. నిజం చెప్పాలంటే.. ఏపీ, తెలంగాణలో ఉండే తెలుగువారికంటే భాష, సంప్రదాయాలను కాపాడేది విదేశాల్లో ఉండే తెలుగువారేనని అన్నారు. 'ఏం చేయాలన్నా ఒక దూరదృష్టి ఉండాలి. ఒక నిర-ర్దిష్టమైన ఆలోచన ఉండాలి. భవిష్యత్‌లో జరగబోయే విషయాలను మనం ముందుగానే ఆలోచించాలి. తగిన విధంగా ముందుకు వెళ్లగలిగితే ఏదైనా సాధ్యమే. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ. 25 సంవత్సరాల్లో ఇది సాధ్యమైంది. తెలుగువారు ఎక్కడున్నా రాణిస్తున్నారు. 1996లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. ఐటీ తిండి పెడుతుందా అని అప్పట్లో ఎంతో మంది హేళన చేశా-రు. సెల్‌ఫోన్లు ప్రమోట్ చేస్తే.. ఏమన్నా ఉపయోగమా? అని ప్రశ్నించారు. కానీ ఈరోజు నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు దూసుకెళ్తున్నారు. ఐటీలో రాణిస్తున్నవారు తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలి. ఆనాడు తెదేపా ప్రభుత్వం వేసిన పునాది కారణంగానే ఇక్కడ ఆదాయం పెరిగింది. చదువు, సంపద, జనాభాకు అవినాభావ సంబంధం ఉంటుంది. కొన్ని దేశాల్లో జనాభా రేటు తగ్గిపోతోంది. జపాన్, జర్మనీ దేశాలు భారతీ-యుల వైపు చూస్తున్నాయన్నారు. 'దేశ విదేశాల్లో తెలుగువారు గొప్పగా రాణిస్తున్నారు. తెలుగువారు

మిగతా 2వ పేజీలో...

బీఆర్ఎస్ జంగ్ సైరన్‌తో సీఎంకు ముచ్చెమటలు

- కేటీఆర్
- గులాబీ సైనికులు కనబర్చిన పోరాట స్ఫూర్తికి సలాం చేస్తున్నా!
- పోరాటం వల్లే అదానీ ఆశజూపిన రూ.1000 కోట్లు ప్రభుత్వం వెనక్కు
- లగచర్ల లడాయి నియంతృత్వం దేశం ముందు దోషిగా నిలబెట్టిన సాహసం
- ఖేల్ రత్న, అర్జున అవార్డులకు ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :
రాష్ట్రస్థాయి నాయకత్వంలోనూ కొండంత స్ఫూర్తి నింపిందని కాంగ్రెస్‌ప్రభుత్వఅసమర్థఅనాలోచిత విధానాలపై ప్రజల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీఆర్ఎస్ శ్రేణులు మోగించిన జంగ్ సైరన్ సీఎంకు ముచ్చెమటలు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఏడాది నుంచి కాంగ్రెస్ నియంతృత్వ పాలనపై గులాబీ సైనికులు కనబరిచిన పోరాట స్ఫూర్తికి పేరుపేరునా శిరస్సు వంచి సలాం చేస-త్తున్నానని పేర్కొన్నారు. ఆయన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ట్వీట్ చేశారు. గెలుపోటములతో సంబంధం లేకుండా కార్యకర్తలు

మిగతా 2వ పేజీలో...

వీడియోల ఘటనలో 12 మంది అరెస్ట్!

- మల్లారెడ్డి కాలేజ్ సీజ్?
- సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ గర్ల్స్ హాస్టల్లో సంఘటనే అందరిలోచర్చ
- 11 ఫోన్లు స్వాధీనం 5 గురు హాస్టల్ సిబ్బందిని అదుపులోకి
- మరో వైపు మహిళా కమిషన్ కీలక ఆదేశాలు జారీ

2లో

రాజకీయ స్వార్థం కోసమే జమిలి!

2లో

అరె.. జగ్గారెడ్డి రాలే..!

- భట్టి సంగారెడ్డి టూర్‌కు దూరం
- కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చ

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :
తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంగారెడ్డి పర్యటనలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కనిపించకపోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. సంగారెడ్డి జిల్లాలో ఏ అధికారిక కార్యక్రమం జరిగిన ముందుండే జగ్గారెడ్డి శుక్రవారం జరిగిన మీటింగ్‌కు హాజరు కాకపోవడంపై ఆ పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. హైదరాబాద్ ఐఐటీలో ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకున్న కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి హాజరయ్యారు. అయితే ఈ సమావేశానికి జగ్గారెడ్డి మాత్రం దుమ్మా కొట్టాడు. దీంతో ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో కాక రేపుతుంది. కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు ముమ్మరమయ్యాయని, సీఎం పదవి కోసం భట్టితో పాటు మరికొందరు సీనియర్ నాయకులు అంతర్గతంగా కొద్ది రోజుల నుంచి పావులు కదుపుతున్నారని కాంగ్రెస్ నేతలే

మిగతా 2వ పేజీలో...

తెలంగాణ జాగృతి బీసీ సమరభేరి

- ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో బీసీల మహాసభ
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్
- 42శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ
- సావిత్రిబాయి పూలే పులిబిడ్డ అంటూ ప్రశంసల వర్షం

బ్యూరోచీఫ్- నీలగిరివార్త :
ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలనికాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె కోరారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నేడు ఇందిరాపార్క్‌లో నిర్వహించిన బీసీ సంఘాల మహాసభలో కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సావిత్రి బాయిపూలేవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయిపూలే

మిగతా 2వ పేజీలో...

ఇది ప్రజాప్రభుత్వం కాదు..కోతల ప్రభుత్వం

- రైతు భరోసాపై మరోమారు మోసం చేసే యత్నం
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్- నీలగిరివార్త :
ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదు మాటల ప్రభుత్వం, కోతల ప్రభుత్వమని మండిపడ్డారు. రైతు భరోసా లో కోతలు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు ఎందరు ప్రభుత్వం దగ్గర డేటా ఉందని, దద్దమ్మ ప్రభుత్వం రైతుల నుండి

మిగతా 2వ పేజీలో...

వీడియోల ఘటనలో 12 మంది అరెస్ట్!

- మల్లారెడ్డి కాలేజ్ సీజ్?
- సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ గర్ల్స్ హాస్టల్లో సంఘటనే చర్చ
- 11 ఫోన్లు స్వాధీనం 5 గురు హాస్టల్ సిబ్బందిని అదుపులోకి
- మరో వైపు మహిళా కమిషన్ కీలక ఆదేశాలు జారీ

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :
జడ్చర్ల ల్లోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ గర్ల్స్ హాస్టల్లో జరిగిన ఘటన గురించే ఇప్పుడు అందరూ మాట్లాడుకుంటున్నారు. హాస్టల్ బాత్రూముల్లో కెమెరాలు అమర్చినట్లు గుర్తించి, రహస్యంగా వీడియోలు తీస్తున్నారంటూ విద్యార్థినులు తీవ్ర ఆందోళనకు దిగారు. ఈ విషయంలో పోలీసులు ఇప్పటికే 11 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. దాంతో పాటూ 5 గురు హాస్టల్ సిబ్బందిని అదుపులోకి తీసుకున్న నేపథ్యం.విద్యార్థినుల ఆరోపణలు నిజమని తేలితే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఏసీపీ శ్రీనివాసరెడ్డి.

మరో వైపు కీలక ఆదేశాలు జారీ

మరోవైపు ఈ విషయంలో మహిళా కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. గర్ల్స్ హాస్టల్ ఘటన కేసును సుమోటో గా తీసుకుంటున్నామని చెప్పింది. విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపింది మహిళా కమిషన్. ఇక పోలీసులు కూడా ఈ విషయంపై చాలా సీరియస్ గా దర్యాప్తు చేస్తున్నారు. హాస్టల్ సిబ్బందిని విచారిస్తున్నారు. వారి దగ్గర నుంచి తీసుకున్న ఫోన్లలో వీడియోలను పరిశీలిస్తున్నారు. మరి కొంత మందిని కూడా ఈరోజు విచారించే అవకాశం ఉంది. ఈ కేసులో మొత్తం 12 మందిని అరెస్ట్ చేస్తారని చెబుతున్నారు. హాస్టల్ గదిలోని ఒక బాత్రూం వద్ద కిటికీలో నుంచి ఒక అగంతకుడు తొంగి చూశాడని ఫిర్యాదులో తెలిపారు. వెంటనే స్పాట్ కు చేరుకుని కిటికీ పై ఉన్న ఫింగర్ ప్రింట్స్ క్లూస్ సేకరించినట్లు చెప్పారు. అలాగే హాస్టల్ వెంటిలేటర్ మీద కూడా వేలిముద్రలు కనిపించాయని పోలీసులు చెబుతున్నారు. విద్యార్థినుల ఆరోపణల ప్రకారం, నిందితులు 300 వీడియోలు రికార్డ్ చేసినట్లు తెలుస్తోంది. విద్యార్థినుల ఆరోపణలు నిజమైతే మల్లారెడ్డి కాలేజ్ సీజ్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

రాజకీయ స్వార్థం కోసమే జమిలి!

- బీవీ రాఘవులు
- ఢిల్లీ ఎన్నికల్లో ప్రయోజనం కోసమే ఒకే దేశం, ఒకే ఎన్నిక కుట్రలు
- బిల్లు పాస్ కాదని విషయం తెలిసినా హైలెట్ కోసమే బీజేపీ అబద్ధాలు
- పంజాబ్‌లో గత 39 రోజులుగా రైతుల ఉద్యమం
- తెలంగాణ మంత్రులు కస్తూర్బా ఉద్యోగ సమ్మెవిచ్ఛిన్నం చేసేయత్నం
- ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్‌ల సమస్యలు పరిష్కరించాలి

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :
రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికల నినాదం బీజేపీ ప్రయత్నిస్తోందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు.శుక్రవారం సంగారెడ్డి సీపీఎం కార్యాలయంలో ఆయన మీడియాసమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రయోజనం కోసమే ఒకే దేశం, ఒకే ఎన్నికని బీజేపీ కుట్రలుపన్నుతోందని విమర్శించారు. పార్లమెంట్‌లో జమిలి బిల్లు పాస్ కాదని విషయం తెలిసినా హైలెట్ కావడం కోసమే బీజేపీ అబద్ధాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కస్తూర్బా ఉద్యోగులను చర్చలకు పిలవాలి రాష్ట్రంలో మంత్రులు కస్తూర్బా ఉద్యోగుల సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని బీవీ రాఘవులు ఆరోపించారు. కస్తూర్బా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వారికి చర్చలు పిలవన్నారు. పంజాబ్‌లో గత 39 రోజులుగా రైతులు ఉద్యమం చేస-్తన్నారని, దలేవాల్ అనే రైతు నాయకుడు హాస్పిటల్‌లో నిరాహార దీక్ష చేస్తున్నారని, అయినా కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళనలపై స్పందించకపోవడం దారుణమని అన్నారు.కస్తూర్బాగాంధీ ఉద్యోగులు గత 25 రోజులుగా ఆందోళన చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్‌ల పై దృష్టి సారించి,సమస్యలు పరిష్కరించాలని కోరారు.

బీఆర్ఎస్ జంగ్ సైరన్‌తో సీఎంకు ముచ్చెమటలు

మొదటిపేజీ తరువాయి..

చూపించిన కదనోత్సాహం రాష్ట్ర స్థాయి నాయకత్వంలోనూ కొండంత స్ఫూర్తి నింపిందని చెప్పారు. అబద్ధాలపునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తుగ్లక్ పాలనను అందిస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తల అలుపెరుగని పోరాటం వల్లే అదానీ ఆశజూపిన రూ.వంద కోట్లను ప్రభుత్వం వెనక్కు ఇచ్చేసిందని చెప్పారు. లగచర్ల లడాయి నియంతృత్వ కాంగ్రెస్ పార్టీని దేశం ముందు దోషిగా నిలబెట్టిందన్నారు. ప్రభుత్వం అక్రమ కేసులుపెట్టినా వేధించాలని చూసినా మొక్కవోని ధైర్యంతో నిలబడ్డారని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఖేల్ రత్న, అర్జున అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు తెలంగాణ బిడ్డ, పారా అథ్లెట్ దీప్తి జీవాంజి, ఏపీ అథ్లెట్ జ్యోతి యర్రాజిలకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

ఇది ప్రజాప్రభుత్వం కాదు..కోతల ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

దరఖాస్తులు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఫసల్ భీమా ఊసే లేదు.. రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. రైతుల మీద అక్రమ కేసులు పెట్టి? రైతులకు సంకెళ్లు వేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, అప్పుడు బీఆర్ఎస్ రైతులకు సంకెళ్లు వేస్తే ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు వేస్తుంది సంకెళ్ళు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు అండగా ఉందని, నవంబర్ 30 న నాలుగో విడత రుణమాఫీ చేస్తున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు కిషన్ రెడ్డి. ఆ డబ్బులు ఇంకా రైతుల అకౌంట్ లలో చేరలేదని, ఇంకా నాలుగు సంవత్సరాలు అయిన రుణమాఫీ కాదని ఆయన సెటైర్లు వేశారు. కనీస మద్దతు ధర కొన్ని పంటల మీద 80 శాతం మోడీ ప్రభుత్వం పెంచిందని, కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. ధాన్యం కొనుగోలు లో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది? ఇది నేరపూరిత చర్య అని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రైవేట్ రైస్ మిల్లర్ లతో ఒప్పందం కుదుర్చుకుని రైతులకు అన్యాయం చేస్తుందని, రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు. ఈ ప్రభుత్వానికి అధికారుల మీద అజమాయిషీ లేదా అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

గ్రేటర్ హైదరాబాద్‌లో పక్కాగా మంచినీటి వ్యవస్థ

- రాబోయే 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్లాన్
- ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ సౌకర్యం
- పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రణాళికలు
- జలమండిలి బోర్డు సమావేశంలో సిఎం రేవంత్ దిశానిర్దేశం

హైదరాబాద్- నీలగిరివార్త :
రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జల మండలి అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరి పడేలా భవిష్యత్ ప్రణాళిక ఉండాలని దిశానిర్దేశించారు. ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్ ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్‌స్టలెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు. ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం హైదరాబాద్ జలమండలి బోర్డు సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశమవటం ఇదే తొలిసారి. బోర్డు ఛైర్మన్ హోదాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండబ్ల్యుఎస్ ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.
÷-రస్తుతం హైదరాబాద్ సిటీలో ఉన్న జనాభాకు సరిపడే తాగునీటిని సరఫరా చేస్తున్నామని, మొత్తం 9800 కిలోమీటర్ల డ్రింకింగ్ వాటర్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు నీటిని సరఫరా చేస్తున్నట్లు సీఎంకు అధికారులు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి సిటీకి ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోందని, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తెచ్చుకొని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రా-జెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది. ల్గ÷దరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్దేశిరచిన గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకోవాలా, కొండపోచమ్మ సాగర్ ను నీటి వనరుగా ఎంచుకోవాలా.. అనే అంశంపై సమావేశంలో చర్చించారు. కన్‌స్టలెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన రిపోర్టుతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉండటం, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే తాగునీటి సరఫరా ప్రా-జెక్టును చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జలమండలి ఆదాయ వ్యయాల నివేదికను ఎండీ అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. జలమండలికి వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలకు, తాగునీటి సరఫరా నిర్వహణ ఖర్చులకు సరిపోతుందని వివరించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు, కార్యాలయాల నుంచి దాదాపు రూ. 4,300 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయని, కరెంటు బిల్లులకు జలమండలి దాదాపు రూ.5,500 కోట్లు బాకీ పడిందని, రూ.1,847 కోట్లు గతంలో తీసుకున్న అప్పులున్నాయని, దాదాపు రూ. 8,800 కోట్ల రెవిన్యూ లోటు ఉందని వివరించారు. ఆదాయ వ్యయాలు ఆశాజనకంగా లేవని, వీటిని అధిగమించేందుకు ఆర్థిక శాఖ సమన్వయంతో తక్షణ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటికే 20 వేల లీటర్ల నీటిని సిటీలో ఉచితంగా సరఫరా చేస్తున్నందున, ఇతర కనెక్షన్ల నుంచి రావాల్సిన నల్లా బిల్లు బకాయిలు క్రమం తప్పకుండా వసూలయ్యేలా చూడాలని అన్నారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్ లు తయారు చేయించాలని చెప్పారు.
ంజీరా నుంచి 1965 నుంచి సిటీలో పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న పైపు లైన్లకు కాలం చెల్లిందని, దీంతో రిపేర్లు వస్తే దాదాపు పది నుంచి 15 రోజులు నీటి సరఫరా నిలిచిపోతోందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ పాత లైను వెంబడి ప్రత్యామ్నాయంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

అపరచాణిక్యుడు జనక్ ప్రసాద్

కంపెల్లి సమయ్య

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :
మంచిర్యాల జిల్లా మందమర్రి ఐ.ఎన్.టీ.యూ.సీ కార్యాలయంలో దేవి భూమయ్య, రాంశెట్టి నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కేంద్ర ఉపాధ్యక్షుడు కంపెల్లి సమ్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమయ్య మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతల పై మండిపడ్డారు. ఆపరా చాణిక్యుడు కార్మిక శ్రామికుల పక్షపాతి, రాష్ట్ర కనీస వేతనాలు చైర్మన్ జనక్ ప్రసాద్ సారధ్యంలో ఐ.ఎన్.టి.యూ.సి గెలిస్తే తమకు మనుగడ లేకుండా పోతుందని భావించిన కొన్ని కార్మిక సంఘాలు ఏఐటీయూసీ తో లోపాయకారి ఒప్పందాన్ని చేసుకున్నాయి అని ఆరోపించారు. తాము కొద్దిపాటి ఓట్లతో వెనుకంజలో నిలిచినట్లు ముందంజలో ఏఐటీయూసీ నిలిచిందని అందుకు కార్మిక ద్రోహులైన దొంగ సంఘాలు సహకరించాయి అని అన్నారు. గెలిచిన కార్మిక సంఘున్నీ హామీల గురించి ప్రశ్నించాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో తమ యూనియన్ పై పత్రిక ప్రకటనలు చేయడం నికృష్ట చర్య తప్ప మరొకటి లేదని అన్నారు. పదేళ్లకు పైగా కార్మికుల భుజస్కంధాలపై కూర్చున్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు ఓటమి పాలైన నెలల వ్యవధిలో రాజీనామాలు చేసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రార్థించడం దిగజారడం తప్ప మరొకటి కాదని అన్నారు. ఈ సమావేశంలో శంకర్ రావు చంద్రశేఖర్, కిషోర్, బుచ్చయ్య, భిక్షపతి, రవి కిరణ్, శ్రీనివాస్, సురేష్, రషీద్, కృష్ణ మోహన్, సుదర్శన్ రెడ్డి, భాస్కర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

నాలెడ్జ్ ఎకానమీలో ఉన్నత స్థితికి ఎదగాలి

మొదటిపేజీ తరువాయి..

ఎక్కడున్నా పరస్పరం సహకరించుకోవాలి. ఐక్యంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలి. ఏ ఏ రంగాల్లో అవకాశాలు ఉన్నాయో తెలుగువారికి బాగా తెలుసు. విజన్ 2047తో ముందుకెళ్తున్నాం. 2047 నాటికి మనం ప్రపంచంలోనే మొదటి, రెండో స్థానంలో ఉంటాం. చిన్న ఆలోచనతో అనేక మంది తెలుగువారు కోటీశ్వరులు అయ్యారు. చిన్న ఆలోచనతో ర్యాపిడోను స్థాపించి గొప్పగా రాణించారు. కో-వర్కింగ్ స్పేస్ ద్వారా వేలమందికి ఉపాధి కల్పిస్తున్నారు. వినూత్నంగా ఆలోచిస్తే మరింత రాణిస్తారు. జీరో పావర్టీ మన లక్ష్యం కావాలి. 90 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత మనది. టాప్-10లో ఉన్న తెలుగు పారిశ్రామికవేత్తలు ఇతరులకు మెంటార్‌గా ఉండాలి. ఎక్కడున్నా.. ఎలా ఉన్నా.. పుట్టిన రాష్ట్రాన్ని మర్చిపోవద్దు. ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్. టెక్నాలజీని సరిగా వినియోగించుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చు. తెలుగు వారికి గౌరవం తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్. తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి ఎంతో సేవ చేశారు. తెలుగు భాష వికాసానికి రామోజీరావు ఎంతో కృషి చేశారు' అని చంద్రబాబు అన్నారు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని సంఘటిత పరిచి... తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, సంప్రదాయ విలువలు, తెలుగు జాతి వారసత్వ సంపదను పరిపుష్టం చేస్తూ నేటితరం, భావితరాలకు అందించే లక్ష్యంతో సమావేశాలు, చర్చలు, సమాలోచనలు, కళా ప్రదర్శనలు నిర్వహించనున్నారు. వివిధ రంగాలకు చెందిన తెలుగు ప్రముఖులు, సినీ నటులు, విదేశాల్లో ఉన్న తెలుగు సంఘాల ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యారు. 5వ తేదీన జరిగే ముగింపు వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరు అవుతారని సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరాదత్ తెలిపారు. ప్రపంచ తెలుగు సమాఖ్యకు 1993లో శ్రీకారం చుట్టారు. తొలి మహాసభలు 1996లో హైదరాబాద్‌లో జరిగాయి. దాదాపు 30 ఏళ్లకు మళ్లీ ఇప్పుడు రెండోసారి నగరంలో నిర్వహిస్తున్నారు. రెండేళ్లకు ఒకసారి తెలుగు మహా-సభలను విజయవంతంగా నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై, దిల్లీ, సింగపూర్, దుబాయ్, మలేసియాలలో మహాసభలు జరిగాయి.

త్వరలో కేబినెట్ విస్తరణ

మొదటిపేజీ తరువాయి..

కారణంగా మంత్రివర్గ విస్తరణకు సమయం పట్టిందని కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు వివరించారు. రెడ్డి ఎమ్మెల్యేల మధ్య తీవ్ర పోటీ నెలకొని కేబినెట్ పదవుల కోసం వారంతా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు అందరినీ ప్రసన్నం చేసుకోవడం అంత సులువు కాకపోవడం తో న్యూఢిల్లీలోని హైకమాండ్ కాస్త ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉంది. రెడ్డి సామాజికవర్గంలో ఒకరికి మాత్రమే మంత్రి పదవి వచ్చేలా ఉంది.

మరో బెర్త్ కోసం వెలమ సామాజిక వర్గం పోరాటం?

వెలమ సామాజికవర్గానికి ఇప్పటికే ఎక్సైజ్ టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి ఉన్నారు. అయితే మిగిలిన ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా క్యాబినెట్ స్థానం కోసం లాబీయింగ్ చేస్తున్నారని అంతర్గత సమాచారం.

షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన వర్గాల పరిస్థితి ప్రశ్నార్థకం?

ఇతర వర్గాల్లోనూ పోటీ తక్కువేమీ కాదు.తెలంగాణలో ప్రతిపక్ష పార్టీల తో టచ్‌లో ఉన్నారనే ఆరోపణలు రావడంతో ఆ రాజకీయ నేతలకు బహిరంగ ఛాలెంజ్ కూడా విసిరారు. కొందరు కాంగ్రెస్‌లోకి రాకముందు ఇతరపార్టీలతో ఉన్నారు.వారందరికీ అవకాశం కల్పించడం కష్టం.తమ ఇగోలు పార్టీకి చేటు చేస్తోందని వారు గుర్తించడం లేదు. కొందరిని మాత్రమే ఎంపిక చేయవచ్చు, నియామకాలు జరగని కార్పొరేషన్లలో మిగిలిన వారికి ఇతర పోస్టులు ఇవ్వనున్నారని ఒక సీనియర్ నాయకుడు తెలిపారు.

మైనారిటీలకు ఎమ్మెల్సీపదవి?

మైనార్టీలను బుజ్జగించేందుకు ఆ వర్గానికి చెందిన ఎమ్మెల్సీని నియమించాలని ప్రభుత్వం యోచిస్తోంది. మార్చి 2025లో ఆరు ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అవుతాయి. రాష్ట్ర మంత్రివర్గంలో మైనారిటీలు ఎవరూ లేరు. మైనారిటీలు తమకు అందుతున్న ఆదరణతో సంతృప్తి చెందడం లేదని, ఇతర వర్గాలతో సమానంగా తమ ప్రాతినిధ్యం ఉండాలని డిమాండ్ చేస్తున్నారు.

హెూం, హౌసింగ్ విభాగాలకు బలమైన మార్గదర్శకత్వం అవసరం?

రాష్ట్రంలోని ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)నుండి ఈ శాఖలకు నిరంతరం సవాళ్లు ఎదురవుతూనే ఉన్నాయి. హెూం, విద్యా మంత్రిత్వ శాఖలకు బలమైన మంత్రులు అవసరం. ఈ రెండు శాఖలు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నాయి. ఈ నష్టాలను ఇప్పుడు నియంత్రించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ నాయకులు వివరించారు.

కాంగ్రెస్ అట్టడుగు స్థాయి ప్రజలకు చేరువ కావాలి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) కొత్త అధ్యక్షుని నియామకం పూర్తయినప్పటికీ, ప్రభుత్వ కార్యక్రమాల గురించి అట్టడుగు స్థాయి ప్రజలకు తెలియడం లేదని పార్టీ కార్యకర్తలు అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ కొత్త ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులను నియమించి ప్రభుత్వ విజయాలను చాటిచెప్పడమే వారి ముందున్న కర్తవ్యం. అయితే, రైతు రుణమాఫీ, సంక్షేమ గ్రాంట్‌లకు సంబంధించి ప్రభుత్వ పథకాలపై చురుగ్గా ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలు పార్టీని కోరుతున్నారు.

బిసి సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :
సావిత్రిబాయి పూలే 194వ జయంతి పురస్కరించుకుని మందమర్రి పట్టణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు సకినాల శంకర్ ఆధ్వర్యంలో వేడుక ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం కేంద్రంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గండ్ల సంజీవ్ పోల్ శ్రీనివాస్, బేర వేణు, సారంగం, సారంగపని, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఆర్‌కు భూమి!

మొదటిపేజీ తరువాయి..

ఉండాల్సిందేనని ఆదేశించారు. ఇందుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక ఏ గ్రామానికి రోడ్డు లేదనే మాట వినబడొద్దని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు.

ఆ ఇద్దరు మంత్రులు ఔట్!

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తోంది. అయితే వారిని సీఎం స్వయంగా పిలిచి మాట్లాడుతారా లేకా కేబినేట్ నుంచి తొలిగిస్తారా అన్నది ఇప్పుడు మరింత హాట్ టాపిక్ గా మారింది. అంతేకాకుండా 20 మంది ఎమ్మెల్యేల పనితీరు బాలేదని రిపోర్టులో వెల్లడైనట్లుగా పోలిటికల్ సర్కిల్ లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇందులో కొత్తగా శా-సనసభకు ఎన్నికైన ఎమ్మెల్యేల పైనే ఎక్కువగా ప్రజా వ్యతిరేకత ఉన్నట్లుగా సర్వేలో వెల్లడైందట. ఈ సర్వేలను త్వరలో ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్లో సీఎం రేవంత్ పంపించనున్నారట. దీంతో సర్వే నివేదికల్లో ఏముందన్న టెన్షన్ ఎమ్మెల్యేల్లో నెలకొంది.

అరె.. జగ్గారెడ్డి రాలే..!

మొదటిపేజీ తరువాయి..

బాహాటంగా చర్చించుకుంటున్న ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గానికి చెందిన జగ్గారెడ్డి అందుకే సదరు కార్యక్రమానికి హాజరు కాలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. తనకు రెండో పవర్ సెంటర్‌గా ఎవరు ఉండొద్దనే కోణంలో సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే జగ్గారెడ్డిని అటెండ్ కాకుండా అడ్డుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

సింగరేణి సేవా సమితి సేవలు సద్వినియోగం చేసుకోవాలి..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :
మందమర్రి సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ శుక్రవారం ప్రకటన ద్వారా తెలియజేశారు. శిక్షణలో భాగంగా టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, కంప్యూటర్ కోర్స్ (డిసిఏ) తరగతులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కోర్సులకు దరఖాస్తు చేసుకోవలసిన మహిళలలు 04.01.2025 నుండి 09.01.2025 వరకు మందమర్రి జి.ఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్టుమెంట్, సింగరేణి సేవాసమితిలో దరఖాస్తు చేసుకోగలరని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కొరకు సింగరేణి సేవా సమితి సెల్ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు 7032878575, 8688150431.

బీసీ సమరభేరి

మొదటిపేజీ తరువాయి..

194వ జన్మదిన మని, దేశంలోని ఆడబిడ్డలందరికీ నేడు పండగ దినమని కవిత చెప్పారు. సావిత్రబాయి పూలే పులిబిడ్డ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. సావిత్రిబాయిపూలే ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు కవిత. చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తు నిర్మాణం చేస్తారని పేర్కొన్నారు. 75ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో బీసీలకు ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించాల న్నారు. చాలామందికులంలేదని, కులరహిత సమాజం నిర్మిస్తామని గొప్పగొప్ప మాటలు చెప్తారని అంటూ కానీ, భారతదేశంలో కులాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కులాల ఆధారంగానే జీవిస్తున్నారన్నారు. అందుకే రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక హక్కులు కల్పించారని గుర్తు చేశారు. వారికి ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించిన అంబేద్కర్ కు దేశ ప్రజలందరూ చేతులెత్తి మ్రొక్కాలని అన్నారు క

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 4 -1 -2025

దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త

భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. డిసెంబర్ 3 సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంతో అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను చదువుకోడానికే వీల్లేదు అంటూ వివక్షతోపుతున్నటువంటి తరుణంలో అవమానాలను భరిస్తూ మహిళలకు చదువు ద్వారానే స్వాలంబన దిశగా అడుగులు వేయవచ్చని పట్టు పట్టి చదువును కొనసాగించి మహిళా ఉపాధ్యాయురాలుగా విజయం సాధించిన సావిత్రిబాయి పూలే నేటి మహిళ ఉపాధ్యాయులకు ఆదర్శమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నల్గొండలో జరిగిన విజ్ఞా వైజ్ఞానిక ప్రదర్శనలో అద్భుతమైన ప్రదర్శనను ప్రదర్శించడంతో నల్గొండ జిల్లా కలెక్టర్ డి ఓ అభినందిస్తూ ప్రశంసల జలను కురిపించారు.

నేటి తరానికి పూలే దంపతులను ఆదర్శంగా తీసుకోవాలి

సావిత్రిబాయిపూలే194 వ జయంతివేడుకలు

బి.ఆర్.ఎస్.పార్టీ మునగాల మండల ఉపాధ్యక్షులు సోమపంగు సైదులు

మునగాల: నేటితరం యువత మహాత్మజ్యోతిబాపూలే, సావిత్రిబాయిపూలే దంపతులను ఆదర్శంగా తీసుకోవాలని మునగాల మండల బి.ఆర్.ఎస్. పార్టీ మండల ఉపాధ్యక్షులు సోమపొంగు సైదులు అన్నారు. శుక్రవారం మహాత్మజ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశం పరాయి పరిపాలనలో ఉన్న సమయంలో అగ్ర కులాలు నిమ్న కులాలను అంటరానివారిగా చూస్తున్న రోజుల్లో వారిని చైతన్యం చేసి చదువు నేర్పించారని గుర్తు చేశారు. ఇంటి ఇల్లాలు విద్యావంతురాలైతే ఆకుటుంబం, గ్రామము, జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందు తాదని భావించిన సావిత్రిబాయి పూలే మహిళ విద్యకు శ్రీకారం చుట్టారని చెప్పారు. ప్లేగు వ్యాధి గ్రస్తులకు ఉచితంగా వసతి కల్పించి వైద్యం అందించిన మహానీయురాలు అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యునతికి చివరకి వరకు కృషి చేసిన పూలేదంపతులను నేటి తరం ఆదర్శంగా తీసుకొని వారి ఆశయసాధనకు కృషి చేయాలని కోరారు.

గంజాయి విక్రయిస్తున్న 8 మందిని అరెస్ట్

కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 03

మునగాల:మునగాల మండలం ఆకుపాముల గ్రామ శివారులోని శ్రీకృష్ణ హోమ్స్ ప్రాంతంలో నమ్మదగిన సమాచారం మేరకు గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుంచి రెండు కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని వారికి విక్రయిస్తున్న వర్ష రాష్ట్రానికి చెందిన మరొక ఆరుగురుని అదుపులోకి తీసుకొని మొత్తం 8 మంది మీద కేసు నమోదు చేసి నాలుగు వైకిల్ ఆర్ సెల్ ఫోన్ సీజ్ చేసి రిమాండ్ కు తరలించిన మునగాల పోలీసులు కోదాడ డిఎస్పి ఆఫీసులో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పి శ్రీధర్ రెడ్డి,ఈకార్యక్రమంలో మునగాల సీ.ఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై బి ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జానారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వేణుధర్ రెడ్డి

దేవరకొండ నీలగిరి వార్త

కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ పీసీసీ కార్యదర్శి డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి శుక్రవారం మాజీ సీఎల్పీ నేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు మాజీ మంత్రి కుం దూరు జానారెడ్డిని మర్యాద పూ ర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా కుం దూరు జానారెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు చేరువ కావాలని ప్రజల కోసం పనిచేసే మంచి నాయకుడిగా పేరు ప్రతిష్టలు సంపాదించాలని వేణుధర్ రెడ్డి కి తెలిపినట్లు తెలిపారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ నాయకులు మోహిన్ తదితరులు ఉన్నారు.

మహిళా అధ్యాపకులకు ఘన సత్కారం

మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సర్కార్ నిర్ణయం అభినందనీయం

సావిత్రిబాయి పూలే ఆదర్శాలను ముందుకు తీసుకుపోదాం

ఏ ఎస్ ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గోవిందరావు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, జనవరి 3:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం అభినందనీయమని స్థానిక ఏ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ గోవిందరావు అన్నారు. ఈ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు. మొదట ప్రిన్సిపాల్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ పుట్టింటి , మెట్టింటి బాధ్యతలు నిర్వర్తిస్తూ , వాటన్నిటినీ అధిగమిస్తూ అంతకుమించి ఉద్యోగ ధర్మాన్ని గుర్తెరిగి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు నిరంతరం శ్రమిస్తున్న కళాశాల మహిళా అధ్యాపక బృందాన్ని అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం నిజంగా అభినందనీయం అని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మంచి జీవితానికి విద్య పునాది. నిజమైన స్వేచ్ఛ, సమానత్వానికి మార్గం విద్య మాత్రమే అని . లింగ లేదా కులంతో సంబంధం లేకుండా ప్రతి బిడ్డకు విద్య నేర్చుకునే హక్కు అందరికీ కలగాలనే తన బలమైన సంకల్పంతో సావిత్రిబాయి పూలే ఎన్నో పోరాటాలు చేశారు అని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే గౌరవార్థం, విద్య సమానత్వం కోసం మనం కట్టుబడి ప్రతి బిడ్డ నేర్చుకోవడానికి, ఎదగడానికి సమాజానికి దోహదపడే అవకాశం ఉన్న ప్రపంచం కోసం పని చేద్దాం అని అధ్యాపకులకు హితబోధ చేశారు . సావిత్రిబాయి వెలిగించిన కాంతి మరింత న్యాయమైన , సమానమైన ప్రపంచం వైపు మన మార్గాన్ని నడిపిస్తూ

ప్రకాశిస్తూనే ఉండేలా చూసుకుందాం అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మహిళా అధ్యాపకులు మాట్లాడుతూ మహిళలను చిన్నచూపు చూస్తున్న సమాజంలో ఇంతగా గుర్తించి , ఇంతటి గౌరవాన్ని , సన్మానాన్ని అందించిన కళాశాల ప్రిన్సిపాల్ గారికి మరియు స్టాఫ్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

జాన్ పహాడ్ జాతర సమయంలో 24 గంటలు అందుబాటులో ఉండాలి

బై వాక్ పరిశీలించిన జిల్లా కలెక్టర్

వారితో పాటు ఆర్డీవో డిఎస్పి సీఐ,ఎస్ఐ ఉన్నారు

పాలకీడు తాసిల్దార్ ఎంపీడీవో, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

నీలగిరి వార్త పాలకీడు

జాన్ పహాడ్ దర్గా ఉత్సవాల ఏర్పాట్లపై ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్. శుక్రవారం పాలకీడు మండలంలోని జాన్పాడు గ్రామంలో గల శ్రీ హజరత్ జాన్ పాడ్ సైదులు బాబా దర్గా వద్ద ప్రతి జనవరి 3 వారం 24,25, లలో జరిగే ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ జాన్పాడుదర్గా ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు.

అనంతరం దర్గా ముజబర్ సయ్యద్ జానీ జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా దర్గా లోనికి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, జాన్పాడు గ్రామాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పురుసు ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఉత్సవం విజయవంతంగా జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఉరుసు జరిగేటప్పుడు పారిశుధ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని,

సిబ్బందిని అధికంగా ఏర్పాటు చేసి జాతర జరిగే టైములో 24 గంటలు విధులలో ఉండేటట్లుగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు హాజరు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీవో పద్మకు తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి దర్గా వద్ద ఏర్పాట్లకు 65 లక్షలు మంజూరు చేశారని అలాగే సిసి రోడ్ల నిర్మాణం జాతరకు వచ్చు అన్ని రోడ్లను మరమ్మత్తులు చేయాలని పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ ప్రదీప్‌కు కలెక్టర్ ఆదేశించారు. దర్గా వద్ద పర్మనెంట్ టాయిలెట్స్ నిర్మాణం కొరకు లొకేషన్స్‌ను పరిశీలించాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు ప్రజలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. వీలైన చోట్ల మొబైల్ టాయిలెట్స్ మహిళల కొరకు ప్రత్యేక ఏర్పాటు చేయాలన్నారు. త్రాగునీటి కొరకు మిషన్ భగీరథ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ట్యాంకుల ద్వారా నీటిని ఏర్పాటు చేయాలని, తాత్కాలిక బోర్ వెల్స్ ఏర్పాటు చేసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద సోప్ పీట్స్ తప్పక ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్యం కొరకు సిబ్బంది, ట్రాక్టర్లు, ట్యాంకులు, బ్లీచింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. నాలుగు పార్కింగ్ ప్లేస్ లలో నాలుగు టీములను ఏర్పాటు చేసి వారిపై ఒక సూపర్వైజర్ ని పెట్టాలని ఆర్డిఓ శ్రీనివాస్‌కి సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు వ్యాపారాలకు, గృహ అవసరాలకు, ఉత్సవానికి సపరేటుగా డిస్ట్రిబ్యూషన్ లైన్స్ ఏర్పాటు చేయాలని, అలాగే తగినన్ని ట్రాన్స్ఫార్మర్లు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. పార్కింగ్ ప్లేస్ లలో హైమాస్ లైట్ ఏర్పాటు చేయాలని, అలాగే రెండు ఆర్టీసీ బస్టాండ్‌లో కూడా లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ పరంగా జాగ్రత్తలన్నీ విద్యుత్ విద్యుత్ శాఖ

అధికారులు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. జాతర ప్రాంతాన్ని మొత్తం మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు టెంపుల్ చుట్టూ ఉన్న రోడ్లు అలాగే గ్రామంలో ఉన్న రోడ్లు మనమత్తులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పెట్టాలని దర్గా వద్ద మెయిన్ క్యాంప్ ఉండాలని రెండు అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని అలాగే హుజూర్నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మిర్యాలగూడెం ఆరోగ్య కేంద్రాల వద్ద సిబ్బంది జాతర జరుగు సమయంలో 24 గంటలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు దర్గా వద్ద ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేసి ఆహార పదార్థాలను నిరంతరం పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు .వీఐపీ లకు ప్రత్యేక ప్రోటోకాల్ అధికారి ఏర్పాటు చేయాలని ఆర్డీవో శ్రీనివాస్ కు కలెక్టర్ తెలిపారు. పోలీస్ సిబ్బంది రెండు కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలని అలాగే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలకు తమ పూర్తి సహకారాన్ని అందించాలని తెలిపారు . ఉత్సవానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు తమ పూర్తి అంచనాలను నివేదికలను రేపు సాయంత్రం కల్లా అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా ముజావర్ సయ్యద్ జానీ ఆర్డీవో శ్రీనివాస్ డిఎల్పిఓ యాదయ్య డివిజనల్ పంచాయతీరాజ్ అధికారి ప్రదీప్ ఎలక్ట్రికల్ ఏడి శక్రు నాయక్ ప్రజా ప్రతినిధులు మోతిలాల్ గోపాల్ సుబ్బారావు వెంకట్ దక్కన్ సిమెంట్ జనరల్ మేనేజర్ శ్యామల రావు పెన్నా సిమెంట్స్ మేనేజర్ ప్రకాష్, పాలకీడు మండల తాసిల్దార్ కమలాకర్ ఎంపీడీవో లక్ష్మి పంచాయతీ సెక్రెటరీ నాగార్జున ఎం పి ఓ వీరయ్య అధికారులు పాల్గొన్నారు.

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 3

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు.

సంక్రాంతి పండుగ రానున్న నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఈరోజు పోలీస్ అధికారులతో కోడిపందేల నిర్వహించకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా కోడిపందేలను నియంత్రించేందుకు డివిజన్, మండల, గ్రామస్థాయిలో టీమ్లను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో కోడిపందేలు, జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా కోడిపందేలు, జూదం నిర్వహణకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. బెట్టింగ్, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. గత సంవత్సరంలో కోడిపందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. కోడిపందేల నిర్వహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

చైనీస్ మాంజా అమ్మకం లేదా నిల్వపై కఠిన చర్యలు

చైనీస్ మాంజా వినియోగం, అమ్మకం లేదా నిల్వపై కఠిన చర్యలు తీసుకొవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. మానవ ప్రాణాలకు, పక్షులు, జంతువులకు హాని కలిగించే నిషేధిత చైనా మాంజపై ఎస్ హెచ్ వో లందరూ సీరియస్ గా దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సూచించారు.

ఖమ్మం కమిషనరేట్ లో షాపుల్లో నాన్ బయో డీగ్రేడబుల్, సింథటిక్ ఉత్పత్తులతో తయారు చేసిన నిషేధిత చైనీస్ మాంజాను కలిగి ఉన్న అమ్ముతున్న దుకాణాలపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ప్రధానంగా మాంజా కొనుగోలు చేసే కస్టమర్లు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంపౌండ్ వాల్స్ లేదా రెయిలింగ్ ఉన్న భవనాల నుంచి గాలిపటాలు ఎగురవేయాలని అధికారులు ప్రజలను కోరారు. మానవ ప్రాణాలకు, పక్షులకు,

జంతువులకు హాని కలిగించకుండా ఉండటానికి చైనీస్ మాంజాను కొనుగోలు చేయవద్దని సూచించారు. స్థానిక పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరో జనవరి 3

దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15 వ తేదీలోగా ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రివర్యులు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం ఉండగా 64 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగా 170 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని వెంటనే ఈ భూములను సేకరించడానికి యజమానులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన భూసేకరణ జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నేరు వాగు పొంగి పొర్లడం వల్ల ఖమ్మం, పాలేరు నియోజకవర్గం ప్రజలు తరచూ వరద సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి పరిస్థితిని నియంత్రించడానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం ఒకటే పరిష్కారం అని అన్నారు.



రిటైనింగ్ వాల్ సంబంధించి 234 ఎకరాల 20 గుంటల భూసేకరణలో ప్రభుత్వ భూమి 60 ఎకరాలు 31 గుంటలు ఉందని, ప్రైవేట్ భూముల 173 ఎకరాల 29 గుంటల భూమి ఉందని, 28 నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీనవర్గాలకు విద్యను అందించాలని పరితపించిన వ్యక్తి

ఎల్కతుర్తి మండల నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 03

ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ ఫూలే గారి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా సావిత్రి భాయ్ ఫూలే గారు స్రీలకు స్వేచ్ఛ సమానత్వం కల్పించారు మరియు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా పనిచేసారు బడుగు బలహీన వర్గాలకు సైతం విద్యను అందించాలని తన చివరి శ్వాస వరకు పరితపించిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు అంబాల ఆర్య రాజ్, గ్రామ అధ్యక్షులు అంబాల సుమన్,కాంగ్రేస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరం వెంకటేష్, స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్ల కార్యదర్శి అంబాల ప్రశాంత్,బిఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి గ్రామ శాఖ,అధ్యక్షులు జంగం రాజు, చింతలపల్లి మాజీ గ్రామ అధ్యక్షులు హింగే రమేష్,కాంగ్రెస్ నాయకులు గోడిశాల ప్రదీప్ గౌడ్,బొల్లెపూగు రమేష్,అంబాల జగన్,ఎలకంటి మల్లచారి, గూడెల్లి సంఘం అధ్యక్షులు గూడెల్లి రవి,మరియు భవన నిర్మాణ శాఖ అధ్యక్షులు రేణుకుంట్ల సాంబయ్య, మాటూరి కిషన్, గోడిశాల రాజ్ కుమార్, గడ్డం రాకేష్,ఎర్రోళ్ల రాజు,మహిళలు అంబాల మమత, పంగ ఎలీషా, సుమలత, . మంజుల, తదితరులు పాల్గొన్నారు.

2025వ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కందుల ఇజ్రాయెల్

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 3.

డాక్టర్, పద్మావతి, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ,అఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్‌ను విజయ వాడ, గొల్లపూడిలో , కందుల ఇజ్రాయెల్, ఎస్సీ ఎస్టీ, హెల్త్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, అధ్యక్షుడు శుక్రవారం డాక్టర్ పద్మావతి మేడమును మర్యాద పూర్వ కముగా , కలిసి పూల మాలతో, బొకేతో, శాలువలతో ఘనంగా 2025 నూతన సంవత్సరము శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ హెల్త్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హైందవ శంఖారావానికి తరలి వచ్చి, జయప్రదం చేయండి :తంగిరాల అశోక్ రెడ్డి,కిషోర్ రెడ్డి

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 3.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలంలోని తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని 5 వ తేదీ న విజయవాడలో జరగబోయే హైందవ శంఖారావం సభకు హిందువులందరూ తరలి రావాలని,హైందవ శంఖారావ సభ జిల్లా మీడియా కన్వీనర్ తంగిరాల. అశోక రెడ్డి,ఆర్ ఎస్ ఎస్ మార్కాపురం గ్రామీణ ఖండ కార్యవాహ తంగిరాల. కిషోర్ రెడ్డిలు శుక్రవారం పిలుపునిచ్చారు.హిందూ దేవాలయాలు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలనే డిమాండ్ తో సుమారు 60 ఎకరాలలో భారీ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వాలు హిందూ దేవాలయాలను తమ ఆధీనములో పెట్టుకొని ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారని తంగిరాల అశోక రెడ్డి,తంగిరాల కిషోర్ రెడ్డిలు తెలిపారు. కావున హైందవ శంఖారావం సభకు, ప్రతి ఒక హిందువు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని శుక్రవారంకోరారు.

ఘనంగా సావిత్రి భాయ్ ఫూలే జయంతి వేడుకలు

ఘనంగా నివాళులు అర్పించిన డాక్టర్. నెమ్మాది ఉపేందర్, అరగాని సరిత..

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 03

మునగాల:మండలపరిధిలోని ప్రాథమిక పాఠశాల తాడువాయి తండా నందు, సావిత్రి భాయ్ ఫూలే జయంతివేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డాక్టర్ నెమ్మాది ఉపేందర్ మాట్లాడుతూ,సంఘ సంస్కర్త,సామాజిక సేవకులు, బడుగు బలహీన వర్గాలు ,బహుజనులు, మహిళల విముక్తి కి ఎనలేని సేవ చేసిన మహనీయురాలు సావిత్రి భాయ్ ఫూలే అని అన్నారు.అలాంటి మహనీయురాలి జయంతిని తెలంగాణ ప్రజా ప్రభుత్వం, "రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం"గా జరుపుకోవాలని ఉత్తర్వులు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని,ఈ సందర్భంగా డాక్టర్. ఉపేందర్ తెలంగాణ ప్రజా ప్రభుత్వంకి ధన్యవాదములు తెలియజేశారు. మహిళా ఉపాధ్యాయురాలు అమరగాని సరిత మాట్లాడుతూ, బాలికలు సావిత్రి భాయ్ ఫూలేని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలని అన్నారు. తదనంతరం మహిళా ఉపాధ్యాయురాలు అయిన అమరాగాని సరిత, అంగన్వాడీ టీచర్ మాలోత్ రాణి, అంగన్వాడీ ఆయా తులసి,లను ప్రధానోపాధ్యాయులు డాక్టర్. నెమ్మాది ఉపేందర్, పాఠశాల విద్యారినీ, విద్యార్థులు గ్రామస్తులు శాలువా, బొకే లతో ఘనంగా సన్మానించారు.

భారతదేశపు మొట్టమొదటి తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

ఎల్కతుర్తి మండల నీలగిరి వార్త ప్రతినిది జనవరి 03

ఎల్కతుర్తి మండల కేంద్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ప్రాంగణంలో భారతదేశ మొట్టమొదటి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారికి వినమ్ర ఘన నివాళులు అర్పించిన వారు. . నవభారత్ భావన నిర్మాణ సంక్షేమ మండలి మండల అధ్యక్షులు రేణిగుంట్ల సాంబయ్య అంబేద్కర్ సంఘం ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల సుమన్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బోల్లె పోగు రమేష్ బాబు. అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాల్. స్వేరో మండల నాయకులు అంబాల ప్రశాంత్ . అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు ఆర్యన్ రాజ్.. బిజెపి మండల నాయకులు ఎర్రోళ్ల రాజు . ఎన్ ఎస్ యు ఐ మండల్ నాయకులు గోడిశాల ప్రదీప్ గౌడ్.. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మొలుగూరి సంజీవ్.. ఆటో యూనియన్ నాయకులు హింగరమేష్ ఎస్ సుమన్ ఎల్కతుర్తి కాంగ్రెస్ నాయకులు అంబాల జగన్ శనిగరం రమేష్ చొప్పదండి సుమలత పంగ ఎలిషా. జంపాల అనిత .జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్. మహాత్మ జ్యోతిరావు పూలే గారి సతీమణి సావిత్రిబాయి పూలే భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయుని తాను బహుజనుల స్వరాజ్యం కోసం మహిళలు అక్షర జ్ఞానముతో విజ్ఞానులను చేయుట కొరకు అహర్నిషాలు కృషిచేసి నారు భారత దేశం లో బహుజన రాజ్యాధికారం కొరకు మహాత్మ జ్యోతిరావు పూలే గారి త్యాగానికి ప్రతి రూపముగా సావిత్రిబాయి పూలే గారి నిరంతర కార్యాచరణ చేసినారు ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ రాజ్యాధికారం కొరకు సమిష్టి కృషి చేసి బహుజనుల రాజ్యాధికారం సాధికారత కొరకు మనమందరం కృషి చేయాలని

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్

తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్
రాష్ట్ర ప్రభుత్వ వీప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారిని ఈరోజు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మొయినాబాద్ మండలం కనక మామిడి గ్రామంలో అత్యంత వైభవంగా జరిగే శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల తేదీ 8 నుండి 10 వరకు జరిగే మహోత్సవం కి ఆహ్వాన పత్రికలు అందజేశారు ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , మొయినాబాద్ మండల అధ్యక్షులు మాణయ్య , వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి , బాకరం వెంకట్ రెడ్డి , వెంకటాపురం మహేందర్ రెడ్డి , నవాబ్ పేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ , కార్యదర్శి ఉపేందర్ రెడ్డి , చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుక్కన్న శ్రీకాంత్ రెడ్డి యూవజన కాంగ్రెస్ మాజీ మండల్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ యూవజన కాంగ్రెస్ నాయకులు సుశాంత్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి ఫూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ , డిఇఓ రేణుకాదేవి, జిల్లా అధికారులు, విద్యార్థినీలతో కలిసి జిల్లా కలెక్టర్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజల గావించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎందరో మహనీయులు భవిష్యత్తు తరాల నిమిత్తం ఎన్నో ఒడి దుడుకులను తట్టుకొని, తమ జీవితాలను త్యాగం చేసి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇందులో భాగంగానే జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సాంఘిక దురాచారాలను అరికడుతూనే.. మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన సంఘ సంస్కర్తలని కలెక్టర్ కొనియాడారు. మహిళలకు విద్య ద్వారానే సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని గ్రహించ గలుగుతారనే సదుద్దేశంతో 1848 సంవత్సరంలోనే మొట్ట మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని పొందిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికి ఆదర్శమని కలెక్టర్ తెలిపారు. సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థినీలకు కలెక్టర్ సూచించారు.
సమాజంలో ఎలాంటి వివక్షకు తావునీయకుండా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించిన సావిత్రిబాయి పూలే కలలను నెరవేర్చవలసిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో కూడా కొన్ని విషయాల్లో వివక్షకు గురవుతున్న క్రమంలో వాటిని రూపుమాపాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిపిఓ జయసుధ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, డిపిఆర్ఓ చెన్నమ్మ, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి , ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సత్తార్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి

సావిత్రిబాయి పూలే జయంతిని కస్తూర్బా స్కూల్ పిల్లలు నిర్వహించారు
పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయా

నీలగిరి వార్త పాలకీడు

బడుగు బలహీన వర్గాల వారి సమస్యలపై మడమ తిప్పని పోరాటం చేస్తూ,ఆకలి గొన్న వారికి కడుపు నింపుతూ, సమాజంలో ఉన్న అసమానతలపై పోరాడుతూ తొలగిస్తూ, అక్షర సమాజం ద్వారా మాత్రమే సమాజ ఉద్ధరణ జరుగుతుంది తలరాతలు మార్చే శక్తివంతమైన ఆయుధం అక్షరమే అని బలంగా నమ్మి అట్టడుగు వర్గాల, మహిళల హక్కులు నిరాకరించబడిన దేశం లో ఆనాటి కట్టుబాట్లను సాంప్రదాయాలను ధిక్కరించి విద్య ద్వారానే స్త్రీ జాతి విముక్తి సాధ్యమని నమ్మి ఎంతో కష్టపడి భారత దేశ మొదటి ఉపాధ్యాయురాలుగా కీర్తి గడించిన గొప్ప సంఘ సంస్కర్త, రచయిత్రి మన సావిత్రి బాయి పూలే 194వ జన్మ దినం సందర్భముగా వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేస్తూన్నాం వారి పుట్టిన రోజును మహిళా ఉపాద్యాయ దినోత్సవంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి మహిళా సాధికారత కోసంసావిత్రి బాయ్ పూలే ఆశయాల కోసం ఆనాటి నుండి నేటి వరకు కంకణ బద్దులు అయ్యి ముందుకు పోతున్నందుకు,ఇంకా ఇంకా ముందుకు పోవాలనికోరుతూ ... కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మరియు మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకీడు నందు భారత దేశమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలె జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈకార్యక్రమం మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య ఆధ్వర్యం జాల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మహిళా ఉపాధ్యాయుల స్వప్న..రెహమత్ సుభాషిణి మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న రేష్మా బేగంను శాలువాలతో మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు.పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్, సైదులు శ్రీనివాస్‌రెడ్డి,నరేష్..నాగేశ్వరరావు...నర్సీజి పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా భీమదేవరపల్లి మండల శాఖ అధ్యక్షునిగా కొండ్రాజ్ ప్రవీణ్ కుమార్

భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:

హనుమకొండ జిల్లా మండలం వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా భీమదేవరపల్లి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా శుక్రవారం కొత్తకొండ హరిత హోటల్ లో పాత్రికేయుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షునిగా అరుకాల అజయ్ కుమార్, అధ్యక్షునిగా కొండ్రాజ్ ప్రవీణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శిగా ఉప్పుల సంపత్ కుమార్ ఉపాధ్యక్షులుగా గౌడ చంద్రబాబు సట్ల వెంకటేష్, కోశాధికారిగా గొర్రె కుమారస్వామి, సహాయ కార్యదర్శులుగా బొల్లంపల్లి రాజు కార్యవర్గ సభ్యులుగా ఎర్రబెల్లి రమణారెడ్డి, మాడుగుల సంపత్, కన్నబోయిన రాజ్ కుమార్ బొల్లంపల్లి శ్రీనివాస్ రొంటాల అజయ్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు అక్రిడేషన్ల కోసం తమ పాత్రికేయులసంఘం కృషి చేస్తుందని వివరించారు. జర్నలిస్టులందరూ ఒకే తాటిపైకి వచ్చి మన హక్కుల కోసం ఉద్యమించాలని ఆయన కోరారు.

సావిత్రీబాయి పూలే 194వ జయంతి శుభాకాంక్షలు

ఏ ఐ కే ఎం ఎస్, పి ఓ డబ్ల్యు, పి డి ఎస్ యు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది.

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్ మాట్లాడుతూ దేశంలో మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే మహిళలకు, కార్మికులకు, కర్షకులకు అణగారిన వర్గాలకు చదువు నేర్పిన మొదటి గురువు. కుల నిర్మూలన కొరకు సత్యశోధకు సమాజ్ స్థాపన ఏర్పాటు చేసి అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ కుల సమానతల పైన వివక్షత పైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్యం చేయడం జరిగింది. సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త రోగులకు సేవలు చేస్తూ అదే సేవలలో తను కూడా ప్లేగు వ్యాధికి గురై అమరురాలైన సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో యువత సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలి సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కొరకై కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ పిఓడబ్ల్యూ పి డి ఎస్ యు నాయకులు రాములు, గోపాల్, అశోక్, శ్రీకాంత్, వెంకటయ్య, ప్రభావతి, గీత, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి

ఘనంగా జరుపుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ విద్యార్థులు

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు గొప్ప సంఘసంస్కర్త చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 వ జయంతిని. ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. సావిత్రిబాయి పూలే ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా జయంతిని జరుపుకున్నారు. దేశంలో మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని మహిళలకు కార్మికులకు కర్షకులకు అణగారిన వర్గాలకు చదువు నేర్పిన మొట్టమొదటి మహిళా గురువు కుల నిర్మూలన కొరకు సత్యశోధన స్థాపన ఏర్పాటుచేసి అనేక సామాజిక కార్యక్రమాలు చేసి కుల సమానా తల పైన వివక్షత పైన ప్రజలకు ఆహ్వాన కల్పిస్తూ చైతన్యం చేయడం జరిగింది. పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

గొప్పమానవతావాది సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 03

మునగాల: గొప్పసంఘసంస్కర్త సావిత్రిబాయిపూలే మహిళల్లో చైతన్యం తెచ్చి వారికి విద్యా బుద్ధులు నేర్పి వారి జీవితాలు వెలుగులు నింపిన గొప్ప మానవతావాది సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అనిబిసి విద్యార్థి సంఘం జాతీయప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీవిద్యార్థి సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ అన్నారు, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి అందరు కృషి చేయాలని అలాగే ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన ప్రభుత్వం వారికి ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు,ఈ కార్యక్రమంలో దొంతగాని నాగేశ్వరరావు, సతీష్, నవీన్, రాంబాబు, నాగరాజు, ఎల్లయ్య, ప్రవీణ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

సాయి సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:
సాయి సిద్ధార్థ పాఠశాల నందు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె ఫోటోకు పూలమాలలో వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చేసినటువంటి మంచి పనులను వివరించారు. మహిళా విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికై పోరాడిన భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రి బాయి పూలే గారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ బాధ్యతగా విశ్వసించిన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడిచిన మహనీయురాలు. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం మహాత్మా జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిగా సమాజం గుర్తించింది.ప్రభుత్వం ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం మనందరికీ గర్వకారణం. ఆ మహనీయురాలి జయంతి సందర్భంగా వారికీ ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రావు ఉపాధ్యాయులు రాణి, రాజు, ప్రసాద్, లక్ష్మి, శశిరేఖ, రేఖ, సత్యవతి, ధనలక్ష్మి, షమీనా, సఫియా, సన తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్
జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని పట్టణంలోని బీసీ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా బాలికల విద్య కోసం విశేషంగా కృషి చేశారని , సమానత్వం కోసం పోరాడారని, భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాదులు వేశారన్నారు. వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి బడుగులకు చదువు చెప్పిన సామాజిక విప్లవ నేత సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించడం హర్షనియమన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ సహాయ కార్యదర్శి బండి నాగేశ్వరరావు వార్డు ఇంచార్జ్ మేకల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు కొలపాటి వెంకటేశ్వర్లు, ఎర్రబోలు వెంకటరమణ, ముశ%శీ% సత్యనారాయణ, కర్నే కృష్ణ, కొండ లింగారావు, వసంత రెడ్డి శ్రీనివాసరావు, జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని పట్టణంలోని బీసీ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా బాలికల విద్య కోసం విశేషంగా కృషి చేశారని , సమానత్వం కోసం పోరాడారని, భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాదులు వేశారన్నారు. వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి బడుగులకు చదువు చెప్పిన సామాజిక విప్లవ నేత సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించడం హర్షనియమన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ సహాయ కార్యదర్శి బండి నాగేశ్వరరావు వార్డు ఇంచార్జ్ మేకల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు కొలపాటి వెంకటేశ్వర్లు, ఎర్రబోలు వెంకటరమణ, ముశ%శీ% సత్యనారాయణ, కర్నే కృష్ణ, లింగారావు, వసంత రెడ్డి శ్రీనివాసరావు, జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త

భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే అని దేవరకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపెల్లి శ్రీనివాసులు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడంతో శుక్రవారం పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1848లో పూణేలో జాతీయ సహాయం పిడే నివాసం లేదా బీదేవాడలో బాలికల కోసం తాను మొదటి పాఠశాలను ప్రారంభించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు

నీలగిరి వార్త, సూర్యాపేట:-
మహిళల అభ్యున్నతికి పాటు పడిన గొప్ప సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని మహిళల విద్య కోసం ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా సూర్యాపేట జిల్లా గ్రంథాలయం నందు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ముఖ్య అతిథిగా విచ్చేసి సావిత్రి బాయి పూలె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చదువుకోవడానికి అనుకూలమైన పరిస్థితులు లేని సమయంలో సావిత్రి భాయి పూలే తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలెతో కలిసి మహిళల విద్య కోసం పాఠశాలను స్థాపించారని అన్నారు. ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికి మొక్కవోని ధైర్యంతో, పట్టుదలతో మహిళల అభ్యున్నతికి సావిత్రి భాయి పూలే కృషి చేశారని అన్నారు. జిల్లా గ్రంథాలయం నందు మహిళలు చదువుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ శ్యామ్ సుందర్ రెడ్డి, లైబ్రేరియన్ ప్రజన, గ్రంథాలయ సిబ్బంది శ్రీను, లక్ష్మమ్మ, శివాని, పాఠకులు పాల్గొన్నారు.

బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన నాయకులు

నీలగిరి వార్త, సూర్యాపేట:-
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డు లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ ఆధ్వర్యంలో సామాజిక సంఘసంస్కర్త, మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమం సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జుట్టుకొండ సత్యనారాయణ , బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ లు మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం భారతదేశం పరాయి దేశ పరిపాలనలో ఉన్న సమయంలో అగ్ర కుల ఆదిపత్య రోజుల్లో నిమ్న జాతులను అంటరానివారుగా బానిసలుగా చూస్తున్న రోజుల్లో బడుగు బలహీన వర్గాలకు వాక్ స్వాతంత్రాన్ని కూడా లేకుండా హరించి, నిమ్న జాతుల వారిని చదువుకు దూరంగా ఉంచారని అన్నారు. అగ్రకులాలకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాలు విజ్ఞానవంతులు అయితేనే వారి జీవితాలు అభివృద్ధి, చెందుతాయని అగ్రకుల నిరంకుసానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి ఇంటి ఇల్లాలు విద్యావంతురాలు అయితే తన సంతానం కూడా విద్యావంతులవుతారని తద్వారా కుటుంబం, గ్రామము, జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాదని భావించి తన సతీమణి సావిత్రిబాయి పూలే కు స్వయానా విద్యను నేర్పించి దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలును చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హస్సెన్, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు, నారా బోయిన వెంకట్ యాదవ్, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నగేష్, దాసరి వెంకన్న యాదవ్ బత్తుల దశరథ, యలగందుల సుదర్శన్, సముద్రాల రాంబాబు పేరూరి రమణ, మంతాపురం వెంకటేశ్వర్లు, జక్కుల రామచందర్ యాదవ్, యలగందుల వెంకటేశ్వర్లు, పున్న వెంకన్న, గంగాధర జానకి రాములు, ఉపేందర్,తండు కృష్ణ, భద్ర య్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్సీలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

మహిళా ఉపాధ్యాయులకు సావిత్రిబాయి పూలే ఆదర్శం
ఉపాధ్యాయినీలను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేత
భారతదేశ గర్వించదగిన మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే
ఎంఈఓ మాతృనాయక్

దేవరకొండ నీలగిరి వార్త

భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడంతో శుక్రవారం అధికారికంగా దేవరకొండ ఎంఆర్సి లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్సీ పరిధిలోని ఐదుగురు మహిళా ఉపాధ్యాయినీలకు ఘనంగా శాలువాతో సన్మానించి మెమోటోలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం గర్వించదగిన మహిళా ఉపాధ్యాయురాలని తెలిపారు. మహిళలకు చదువు ద్వారానే ఆర్థిక సామాజిక స్వాలంబన దిశగా అడుగులు వేస్తారని విశ్వసించిన గొప్ప ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అని తెలిపారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ మహిళా ఉపాధ్యాయులైన వి. రమణమ్మ, ఎన్.ఎస్. మధుబాల, ఎప్సిబా , పగిడిమర్రి రాధా రాణి, పి. భార్గవి, లను సన్మానించి జ్ఞాపికలను అందించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్స్ చేరిపల్లి శ్రీనివాసులు, పడమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిన్య నాయక్, తాటి కోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ సాగర్ నాయక్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు అబీద్ అలీ , ఆర్.వి.టి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ ఆయాల సేవలు మరువలేనివి

పదవి విరమణ పొందిన టీచర్లను ఆయాలను సన్మానించిన సిడిపిఓ
ఉత్తమ సేవలు అందించిన వారిని సమాజం గుర్తిస్తుంది
అంగన్వాడి పాఠశాలలు తెలియని వారు ఉండరు
ప్రతి ఒక్కరూ అంగన్వాడి నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన వారే
పదవి విరమణ పొందుతున్న వారికి శుభాకాంక్షలు
నిస్వార్థ సేవలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు
ఘనంగా సన్మానించి శాలువాలతో సత్కరించిన ఐసిడిఎస్ అధికారులు
పదవి విరమణ పొందిన టీచర్లు ఆయాలు స్ఫూర్తిదాయకంగా పనిచేశారు
దేవరకొండ సిడిపిఓ చంద్రకళ

దేవరకొండ నీలగిరి వార్త

సుదీర్ఘకాలం సేవలందించిన అంగన్వాడి టీచర్లు ఆయాలను ఐసిడిఎస్ ఎప్పటికీ మర్చిపోలేదని దేవర కొండ ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ అన్నారు.
ఐసిడిఎస్ ప్రాజెక్టు దేవరకొండ పరిధిలోని దేవరకొండ సెక్టార్ లో దేవరకొండ -1, 2,3, శాఖవల్లి అంగన్వాడీ టీచర్లు,ఆయాలు దేవరకొండ -2,3,6,చెరువుకొమ్ము తండ 65 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సెక్టార్ తరఫున సిడిపిఓ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ పదవి విరమణ పొందుతున్న అందుకు ఒక రకంగా బాధ ఉన్న వయో పరిమితి కారణంగా పదవీ విరమణ పొందుతున్నారని ఐసిడిఎస్కు అనేక సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించాలని వారి సేవలను వెలకట్టలేమని వారిని గౌరవిస్తూ వారి నీ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. పదవీ రమణ అనేది ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి కి తప్పని సరి అని,కాబట్టి అందరికీ వారి యొక్క భావి జీవితం సుఖ సంతోషాలతోని ఆయురారోగ్యాలతోని వాళ్ళ కుటుంబ సభ్యులతోని సంతోషంగా గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని వివరించారు ,అలాగే వారిని శాలువాల తో సత్కరించారు, ఈ కార్యక్రమంలో ఎసిడిపివోలు జె.అనురాధ, ఖాతిజ సూపర్వైజర్ . ఎం.విజయలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ ధనలక్ష్మి ,పద్మ, బాలమణి, హెల్పర్స్ అంగన్వాడీ టీచర్స్ ఆయాలు తదితరులు పాల్గొన్నారు .

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నీలగిరి వార్త గరిడేపల్లి
స్థానిక మండల వనరుల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పేడ రేషన్ డైరీని మరియు క్యాలెండర్ను మండల విద్యాధికారి పి. చత్రూ నాయక్ గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీ యస్ యూ టీ యఫ్ జిల్లా కార్యదర్శి బాలసైదిరెడ్డి గారు మరియు మండల అధ్యక్షులు బి. నాగేశ్వర్ రావు ,ప్రధాన కార్యదర్శి జి.వెంకటరెడ్డి గారు, సీనియర్ కార్యకర్తలు బి. నాగేశ్వరరావు, ఆర్ రవీందర్, యలక.సైదిరెడ్డి, రావుల.రాంబాబు, పిట్ట. వీరస్వామిగారు పాల్గొన్నారు. మరియు స్థానిక పాఠశాల, ప్రధానోపాధ్యాయులు. శ్రీమతి హైమావతిగారు, ఉపాధ్యాయులు జి దీప్తి, సౌజన్య, కిశోర్బాబుగారు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 03

మునగాల:మండలపరధిలోని నర్సింహులగూడెం గ్రామంలో శుక్రవారం మహిళాసంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయిపూలే జయంతినినిర్వహించారు, ఈసందర్భంగా ఐద్వామహిళసంఘంజిల్లా నాయకురాలు జూలకంటి విజయ లక్ష్మి, చిత్ర పటానికి పూలమాలలువేసినివాళులర్పించి మాట్లాడారు, చదువుల తల్లి సంఘ సంస్కర్త ఉపాధ్యాయురాలు రచయిత్రి సావిత్రి బాయి పూలే మహిళా లోకానికి అందించిన సేవలు మరువలేనివన్నారు.విద్య ద్వారా నే స్త్రీ కి విముక్తి లభిస్తుందని ఆమె బలంగా నమ్మారని తెలిపారు.కులవ్యవస్థ పితృ స్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ఆమెపనిచేశారని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో విమలమ్మ.ఎలుగూరి లక్ష్మి, వెంకటమ్మ,లక్ష్మి, నాగమ్మ,పద్మ, సరోజన, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

దేవరకొండ నీలగిరి వార్త
భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు,గొప్ప సంఘసంస్కర్త అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు .కవి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుదర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు యూనూస్,మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, మాజి జడ్పీటీసీ అరుణ ,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి సతీష్ మాదిగ,లాలు నాయక్,సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి

దేవరకొండ నీలగిరి వార్త
సావిత్రిభాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి- తిరుపతి హర్షం వ్యక్తం చేశారు.. దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా అణగారిన మహిళలకు అక్షర జ్ఞానం అందించిన మహనీయులు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు..ఆ మహనీయురాలి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మహిళలందరికీ గర్వకారణమని,దీనికి సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

ఆర్డీఆర్ను కలిసిన పిల్లలమర్రి నాయకులు

నీలగిరి వార్త, సూర్యాపేట:-
మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన నాయకులు పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి తో కలిసి హైద్రాబాద్ లో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో నాయకులు గవ్వా వెంకట్ రెడ్డి, మాలి మధుసూదన్ రెడ్డి, రాయల సైదులు తదితరులు ఉన్నారు.

సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వరంలో సిపిఐ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేర్లింగంపల్లి కార్యదర్శి టి రామకృష్ణ పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి.. మాట్లాడుతూ నిజమైన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే మహిళ హక్కులె మానవ హక్కులను తొలిసారిగా నినదించింది. సావిత్రిబాయి పూలే కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల అశ్విష్యుల మహిళా సకల హక్కుల కోసం పోరాటం సంకల్పిత అభ్యుదయ వాది ఆమె కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ మూర్తి సమాజపు కట్టుబాట్లను బ్రాహ్మణవాద సంప్రదాయను ఆధిపత్య వర్గాలను ధిక్కరించిన భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయులు రాలుగా పాఠాలను ప్రారంభించిన దీశాలి. అంటరానితనాన్ని వ్యతిరేకంగా పోరాటం చేసిన సమ న్యాయవాది. అన్నారు ఈ కార్యక్రమంలో కే వెంకటస్వామి డి పి హెచ్ ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కే చందు యాదవ్. సిపిఐ జిల్లా సమితి సభ్యులు. కే సుధాకర్ ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు కూన కాసిం బిఓసి. కే శివకుమార్ ఏఐవైఎఫ్ కార్యదర్శి. ధర్మ తేజ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి. టీ నితీష్ ప్రెసిడెంట్ ఎస్.కొండలయ్య ఆటోరంగం బాలస్వామి. గోపి ప్రజానాట్యమండలి. కురుమయ్య

ఐక్యత ద్వారానే యాదవుల అభివృద్ధి..కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన "అల్ ఇండియా యాదవ మహాసభ" స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. యాదవులంతా ఐకమత్యంగా ఉండాలని రాజకీయంగా ఆర్థికపరంగా ముందంజలో ఉండాలని తెలియపరిచారు. పాండవుల పక్షాన ధర్మం, న్యాయం ఉండటం వల్లనే శ్రీకృష్ణుడు పాండవుల పక్షాన నిలబడ్డారని, యాదవులు కూడ శ్రీకృష్ణుని మార్గంలో పయనించి దేశం, సమాజం కోసం ధర్మం పక్షాన నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ ప్రెసిడెంట్ బద్దుల బాబురావు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్, ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, బొంతు శ్రీదేవి యాదవ్, ఐలేష్ యాదవ్, రాష్ట్ర యువజన కార్యదర్శి పోచబోయిన వినోద్ యాదవ్, అఖిల భారత యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు:కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన మహిళలందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నాటి పురుషాధిక్య సమాజాన్ని, కుల ధోరణులను ఎదిరించి ఉపాధ్యాయురాలి గా పీడిత తాడిత మహిళల విద్యా వికాసం కోసం తన సేవలు అందించిన సావిత్రిబాయి పూలే సేవలు నిరంతరం అనుసరణీయమని రమేష్ పేర్కొన్నారు బహుజన స్త్రీ జనోద్ధరణకు, దళిత మహిళా విద్యాభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసి జీవితాంతం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జీవితం నేటి ఆధునిక మహిళలకు సైతం అనుసరణీయమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన మహిళలందరికి జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నాటి పురుషాధిక్య సమాజాన్ని, కులధోరణులను ఎదిరించి ఉపాధ్యాయురాలు.

నీటిలో మునిగి మహిళ మృతి

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలం జన్కంపల్లి కుర్దు తండాకు చెందిన మెగావత్ అన్సీ ఈనెల తేది 2వ తారీకు నాడు మధ్యాహ్నం 3 గంటలకు తన యొక్క ఆవులను మేపడానికి తన గ్రామ శివారులోకి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు ఈ విషయమై అన్సి భర్త అయిన వసురాం ఆమె కోసం వెతకగా తన ఆచూకీ ఎక్కడ దొరకలేదు దీంతో ఉదయం 6 గంటలకు గ్రామ శివారులో గల రామ సముద్రం చెరువులో అన్సి శవం తేలి కనబడినది. తన భార్య చెరువులో నీరు త్రాగడానికి వెళ్లిన అవులను తోలే క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి ఈత రాక మునిగి చనిపోయినది అని ఆమె భర్త ఐన వాసురాం (వస్రం)ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు.

వేములవాడ బీసీ సంక్షేమ హాస్టల్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి (దేవదాస్)

రాజన్న సిరిసిల్ల వేములవాడ పట్టణంలోని బీసీ సంక్షేమ హాస్టల్ ను శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా హాస్టల్ లోని విద్యార్థుల వసతి గదులు ఆవరణ పరిసరాలు స్టోర్ రూం కిచెన్ గదిని పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆరా తీశారు డిప్లొమా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. రోజూ మెనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా అని ఆరా తీశారు.

సావిత్రిబాయి పూలే సేవలు స్ఫూర్తి దాయకం - రవీందర్ యాదవ్

మహిళల విద్యకు చేసిన కృషి మరవలేనిది

ఆమె పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం

జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన రవీందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మహిళల విద్యకు సావిత్రి బాయి పూలే చేసిన సేవలు స్ఫూర్తి దాయకమని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే పోరాటాలను, ఆమె సేవలను కొనియాడారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి, బాలికా విద్య ఉద్యమానికి పునాది వేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమెకు రవీందర్ యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారన్నారు. మొట్టమొదటి బాలికల పాఠశాలను ఆమె నెలకొల్పారని గుర్తు చేశారు. విద్యతోనే మహిళలకు సముచిత గౌరవం దక్కుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రి బాయి పూలే అని వెల్లడించారు. సామాజిక సంస్కర్తగా, రచయితగా, స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీశాలి అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైన నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధురాలని తెలిపారు. ఆనాడే వితంతు వివాహాలు జరిపి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆమె పోరాట పటిమ నేటి యువతకు ఆచరణీయమన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో బాలికలు విద్యలో రాణించాలని రవీందర్ యాదవ్ సూచించారు.ఈ కార్యక్రమం లొ రవీందర్ యాదవ్ తో పాటు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు హరీష్ రావు.. బాబు మెహన్ మల్లేష్ యాదగిరి దేవరాజ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాల ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో గల హుడా కాలనీ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. " ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. " ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో శ్రీమతి తాటిచర్ల వరలక్ష్మి, శ్రీమతి అనూషా జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 30 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు శ్రీమతి దేవి, కృష్ణవేణి, హేమలత, సుమ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీను, బాలరాజు, %ఎ%. మల్లష్, మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తలే వెన్నుముక : కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి3):

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్ నగర్ లోని వారి నివాసంలో బూత్ స్థాయి కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అని వారి బలంతోనే గత జిహెచ్ ఎంసి మొన్న జరిగిన పార్లిమెంట్ ఎన్నికలో ఘన విజయం సాధించడం జరిగిందని,పార్టీ లో బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు పదాధికారుల నియామకాలు జరుగుతున్న సందర్భంగా బూత్ కమిటీలు,డివిజన్ అధ్యక్షుని ఎన్నిక కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రం లో ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ,ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతు ప్రజలోకి వెళ్తూ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపితం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చైయాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్ అధ్యక్షునిగా ఎవరు ఎనికైనా వారి సహాయ సహకారాలు ఉంటాయని తెలపడం జరిగింది. ఈ యొక్క సమావేశం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ బండారి భాస్కర్, డివిజన్ ఇంచార్జి (జిల్లా కార్యదర్శి)అది నారాయణ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, మహిళా అధ్యక్షురాలు పార్వతి ,ప్రధాన కార్యదర్శిలు సంఘీ అశోక్ , గోవింద చారి, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ ఆయాల పదవి విరమణ మహోత్సవం

ముదిగొండ సెక్టర్‌లో పండగ వాతావరణం లో పదవి విరమణ

అంగన్వాడి టీచర్ ఆయాల సేవలను కొనియాడిన సిడిపిఓ చంద్రకళ

ప్రజల మన్ననలు పొందాలి అప్పుడే వృత్తికి సంతృప్తి

అంగన్వాడి టీచర్ ఆయాల పదవి విరమణ బాధాకరం

ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి

దేవరకొండ ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ

దేవరకొండ నీలగిరి వార్త

అంగన్వాడీ కేంద్రాలలో టీచర్ ఆయాల సేవలను గ్రామ ప్రజలు ఎప్పుడు మర్చిపోలేరని చిన్నారుల ఆలనాతో ఆటలతో కూడిన అక్షరాలు నేర్పించడం కోసం తమ సర్వస్తాన్ని ధారపోసి సుదీర్ఘ సేవలు అందించి పదవి విరమణ పొందుతున్న టీచర్లకు ఆయాలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు దేవరకొండ సిడిపిఓ చంద్రకళ తెలిపారు. దేవరకొండ మండలంలోని ముదిగొండ సెక్టార్ లోని గొట్టుముక్కల ఫస్ట్ అంగన్వాడి సెంటరు లో టీచర్ దేప యాదమ్మ ,లక్ష్మీ ఆయాగా కోర్ర బాగ్య తండ అంగన్వాడీ కేంద్రం, శుక్రవారం పదవీ విరమణ మహోత్సవం జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ సిడిపిఓ చంద్రకళ హాజరై మాట్లాడుతూ 1983 నుండీ 2024 వరకు యాదమ్మ , అనేక సేవలు అందించినారు చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు, వారి శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలి ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు , సెక్టార్ సూపర్ వైజర్ డి.చిట్టెమ్మ మాట్లాడినారు యాదమ్మ చిన్నా రులకు ఆటపాటలతో విద్య కార్యక్రమాలు చాల బాగ అండించినారు వారి కుటుంబ సభ్యులు దేప వెంకటమ్మ మోహన్ రెడ్డి, దేప పద్మా రెడ్డి సునీత, మనుమడు ,గ్రామ పెద్దలు , సెక్టార్ టీచర్లు అందరూ, ఆయలు పాల్గొన్నారు.

రెవిన్యూ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన ఆర్డీవో రమణారెడ్డి

దేవరకొండ నీలగిరి వార్త

రెవిన్యూ ఉద్యోగులు ప్రజలకు మరింత సేవలు అందించి రాష్ట్ర ప్రభుత్వానికి దేవరకొండ డివిజన్ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి అన్నారు. రెవిన్యూ ఉద్యోగుల నూతన సంవత్సర క్యాలెండర్ను ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ ఉద్యోగులతో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి నూతన సంవత్సరంలో మరింత ఉత్సాహంగా పని చేసి రెవిన్యూ శాఖకు పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో దేవరకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

దేవరకొండ నీలగిరి వార్త

నల్గొండ జిల్లాలో ఏర్పాటుచేసిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో దేవరకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ విభాగాలలో అత్యద్భుతమైన ప్రతిభను కనబరిచినట్లు దేవరకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపెల్లి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా రోబో ప్రదర్శనను జిల్లా కలెక్టర్, డీఈవో, తిలకించి అభినందించినట్లు ఆయన తెలిపారు . విద్యార్థులు విద్యతోపాటు విజ్ఞాన ప్రదర్శనలలో ఆసక్తిని కనబరిచి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా గైడ్ టీచర్స్ కర్నాటి పండరినాథ్ ,కే. సైదులు ,విద్యార్థులు సిహెచ్. రాఘవేందర్ సిహెచ్, కార్తీలు పాల్గొన్నారు.

టిఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ"

మండలవిద్యాధికారి పి వెంకటేశ్వర్లు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 03

మునగాల:టిఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండరు, డైరీ ని మునగాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండలవిద్యాధికారి పి.వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ లో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సైదయ్య గౌడ్, శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లాకార్యదర్శి పాండురంగ చారి, మునగాల అధ్యక్షప్రధాన కార్యదర్శులు వై.విక్రమ్ రెడ్డి, హుస్సేన్, కోశాధికారి, ప్రవీణ్, మహిళా అధ్యక్షురాలు వాణి, ఉపాధ్యాయులు గోవర్ధన్, రమేష్, శ్రీధర్ రెడ్డి, వెంకటాచారి, వీరస్వామి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా ఆర్డీవో కార్యాలయం ముందు సివిల్ సప్లై హమాలీల సమ్మె

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా ఆర్డీవో కార్యాలయం ముందు సివిల్ సప్లై హమాలీల సమ్మెలో భాగంగా మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపిన కార్మికులు. 3రోజులుగా జిల్లావ్యాప్తంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెంచిన రేట్లు మరియు జీవోను వెంటనే అమలు చేయాలని పెరిగిన ధరలు ఆనుగొనంగా ఎగుమతి దిగుమతి క్వింటాల్కు 29 రూపాయలు ఇవ్వాలని మరియు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కార్మికులకు జిల్లాలో సొంత గోదాములు నిర్మించాలని మహిళా స్లిప్పర్స్ కనీస వేతనం ఇవ్వాలని మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడంలేదని వారన్నారు ఇప్పటికైనా సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు. మూడవరోజు మోకాలపై నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు విఎల్ నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి. బాలరాజు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. దశరథ్, ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు .బీరయ్య బాజీ శ్రీనివాస్ సంపత్ గంగరాజు భీమయ్య కృష్ణ బీరయ్య సాయిలు శ్రీకాంత్ ప్రసాద్ సాయిలు శ్రీకాంత్ బాలమల్లు ప్రవీణ్ రాజశేఖర్ ఎల్లేశం మహేష్ పద్మ పాల్గొన్నారు.

జాతీయ రోడ్డు భద్రత మాసాత్సవాల్ల లో భాగంగా స్కూల్ విద్యార్థులకు అవగాహన

ఎం.వి.ఐ. శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా తేదీ 03-01-2025 శుక్రవారం రోజున విద్యా నికేతన్ స్కూల్ లో రోడ్డు భద్రత పై 850 మంది విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది . ఇట్టి అవగాహన కార్యక్రమములో జిల్లా రవాణా అధికారి కే. శ్రీనివాస్ రెడ్డి తో పాటు మోటార్ వాహన తనిఖీ అధికారి, శ్రీమతి నాగలక్ష్మి , సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, మరియు హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

సివిల్ సప్లయ్ హామాలి కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి (దేవదాస్)

వేములవాడ సివిల్ సప్లయ్ హామాలి కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ ఈ సమ్మె 3 వరోజుకు చేరుకుందని గతంలో పెరుగుతున్న నిత్యావసరాలకు అనుగుణంగా కూలీ రేట్లు పెరగాలని గతంలోనే 2 సంవత్సరాలకు ఒకసారి అగ్రిమెంట్ చెయ్యాలని జివో చేయడం జరిగిందని క్రితం సంవత్సరం కూడా 10వ నేల 4 వ తేదీ 2024 రోజున అగ్రిమెంట్ జరిగినా కూడా అమలు చేయలేదని 1వ తేదీన జనవరి 2024 రోజు నుండి పెరిగిన కూలీ రేట్ ల ప్రకారం కూలీ కట్టివ్వాలని కోరినప్పటికీ ఇవ్వక పోవడంతో విధిలేక కార్మికులు సమ్మెలోకి పోవడం జరిగిందని దీపావళి సందర్భంగా స్వీట్ జత డ్రెస్ కుట్టు గూలీ బోనస్ పెంపులు ఒప్పుకొని తరువాత ఇస్తామని ఇప్పటికి పెరిగిన డబ్బులను ఇవ్వలేదని క్వింటల్ కు 29 రూపాయలు ఇస్తామని ఇవ్వలేదని అన్నారు అలాగే వీరిని 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని రిటైర్ మెంట్ ఇచ్చి బెనిఫిట్స్ అందించాలని పెన్షన్ 5 వేలు ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పిస్తూ ప్రమాద భీమా10 లక్షలు ఇవ్వాలని అన్నారు.

జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవంలో డ్రైవర్లు వాహన వినియోగ దారులకు అవగాహన

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా లో రెండో రోజు రవాణా శాఖ అధికారిని సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారిని రజనీదేవి కార్యాలయానికి పలు పనుల నిమిత్తము వచ్చిన వాహన వినియోగ దారులకు వాహనము నడుపునపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియ బరిచారు సుమారు వందమంది డ్రైవర్లు వాహన వినియోగ దారులు పాలుగోన్నారు. వాహన కండిషన్ మరియు డ్రైవింగ్ లో మెలకువలు తెలియ భరించారు.రోడ్డు భద్రతప్రతి ఒక్కరి బాధ్యత రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కింది సూచనలను తెలియ భరించిన ఏ ఏంవిఐ.

హెల్మెట్ ధరించండి: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ఇది తల గాయాలను నివారిస్తుంది.

సీటు బెల్ట్‌లు ధరించండి: కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీటు బెల్ట్‌లు ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో గాయాల తీవ్రతను తగ్గించవచ్చు అతివేగం నివారించండి: వేగ పరిమితులను పాటించడం ద్వారా ప్రమాదాల అవకాశాలను తగ్గించవచ్చు.

వాహన నిర్వహణ: వాహనాన్ని సమయానికి సర్వీస్ చేయించడం బ్రేకులు టైర్లు మరియు లైట్లను సరిచూసుకోవడం అవసరం పాదచారులకు రోడ్డు దాటడానికి అవకాశం ఇవ్వడం వారి భద్రతకు సహాయ పడుతుంది వాహనం స్టార్ట్ చేసేముందు వాహనం క్రింద మరియు వెనుకాల ఎవరైనా పిల్లలు జంతువులు ఉన్నాయో చూసుకొని వాహన్నన్ని స్టార్ట్ చచ్చేయవలసిందిగా సూచించారు ఈ సూచనలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చు మరియు మన ప్రాణాలను రక్షించవచ్చు.ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ మోటార్ వాహనాధికారి రజనిదేవి సిబ్బంది కానిస్టేబుల్ రమ్య సౌమ్య ప్రశాంత్ హోమ్ గార్డ్ ఎల్లేష్ లు పాలుగోన్నారు.

సావిత్రి బాయి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

సావిత్రి బాయి జీవిత చరిత్ర ను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సావిత్రి బాయి ఫూలే జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉత్తర్వులు జారీచేసింది శుక్రవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల కోసం సావిత్రి బాయి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు విద్యాబోధన చేయడం జరిగిందని తెలిపారు. తన భర్త జ్యోతిరావు ఫూలే సహకారంతో పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యాబోధన అందించడం జరిగిందని తెలిపారు. సావిత్రి బాయి నినాదర్శంగా తీసుకోవాలని అన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి పనిచేశారని తెలిపారు. వెనుకబడిన తరగతుల కోసం ఆమె ఎంతో కృషి చేశారని వివరించారు. అదనపు కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాలను సావిత్రి బాయి నిర్వహించారని, పెద వర్గాలవారికి విద్యను అందించిన వ్యక్తి అని అన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ, మహిళా ఉపాద్యూరాళ్లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్య శాఖాధికారి రాజు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



వేములవాడ ప్రతినిధి దేవదాస్ నీలగిరి వార్త

నేతన్నల మనో వికాస సదస్సులో చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సాగర్ పిలుపు

మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో గణేష్ నగర్ లోని కార్మిక క్షేత్రంలో ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నంచందర్ మనోవికాస సదస్సును ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల చేనేత మరియు జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మిట్టకొల సాగర్ హాజరై మాట్లడినారు కార్మికులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు అతి త్వరలోనే రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలందరికి చీరలు పంపిణీ చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సంవత్సరానికి రెండు చీరల పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు అట్టి ఆర్డర్ లను త్వరలోనే ప్రభుత్వం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇవ్వనుంది అని తెలిపారు కార్మికులకు చేతి నిండా పని కల్పించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నదని తెలిపారు వస్త్ర పరిశ్రమను అభివృద్ధిలోకి తేవాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూలు డిపోను ఇచ్చిందని గుర్తు చేశారు వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో భాగంగానే పవర్ సబ్సిడీని కొనసాగిస్తుందని అన్నారు త్రిఫ్ట్ నేతన్న భీమ యార్న్ సబ్సిడీ లాంటి పథకాలు కార్మికులను ఉద్దేశించి ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. ఇలాంటి పథకాల్లో ప్రతి కార్మికుడు చేరాలని కోరారు మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెను వెంటనే పరిష్కరించు కోవాలని అన్నారు మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు

ఏటువంటి మానసిక సమస్య ఎదురైనా ధైర్యం కోల్పోకుండా మైండ్ కేర్ సెంటర్లోని సైకాలజిస్ట్ ను సంప్రదించి పరిష్కరించు కోవాలని కార్మికులకు తెలిపారు కార్యక్రమంలో సైకాలజిస్ట్ కె పున్నం చందర్ వస్త్ర పరిశ్రమ యజమానులు బండారి అశోక్ మంచే మల్లయ్య, బండారి వేణుగోపాల్ మైండ్ కేర్ సెంటర్ సిబ్బంది వేముల అన్నపూర్ణ బుర శ్రీమతి రాపెల్లి లత కొండ ఉమ కార్మికులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా కరపత్రాల పోస్టర్స్ ఆవిష్కరణ

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కరపత్రాలు పోస్టర్స్ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, విక్టర్, జిల్లా రవాణా అధికారి కే. శ్రీనివాస్ రెడ్డితో పాటు మోటార్ వాహన తనిఖీ అధికారులు, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్ మరియు హోంగార్డ్స్ పాల్గొన్నారు,

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా గురువారం రోజున చైతన్య విద్యానికేతన్, చిన్న మల్లారెడ్డి నందు విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి అవగాహన కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి జంగిలి శ్రీనివాస్ తో సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, మరియు హోంగార్డ్స్ పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

చదువుల తల్లి సావిత్రీబాయి పూలే 194వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి,బీసీ సాధికారిత సంఘం సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు చదువులతల్లి సావిత్రి బాయి పూలే స్త్రీ విద్యకోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయు రాలు సావిత్రీబాయి పూలే అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ అన్నారు స్త్రీ జాతి ఔన్నత్యం కోసం అణచివేతకు గురైన కులాల స్వేచ్ఛ కోసం చేసిన త్యాగాలు మరువలేనివనీ నరేందర్ అన్నారు మహిళా సాధికారిత కోసం సావిత్రీబాయి పూలే ఎంతగానో శ్రమించారని భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు కావడం మహిళలే కాకుండా ఈ దేశం గర్వించదగ్గ విషయం అని నరేందర్ అన్నారు మహిళలు వంటింటికే పరిమితం కాకుండా విద్యను అభ్యసించాలని పురుషులతో సమానంగా ఉద్యోగాలు చేయాలని రాజకీయంగా రాణించాలని నాటి సావిత్రీబాయి పూలే కృషే,నేడు మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారన్నారు ముఖ్యంగా ప్రభుత్వాలు మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు విద్యా ఉద్యోగాలలో సరియైన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటుగా మహిళలకు ప్రత్యేకముగా విశ్వ విద్యాలయాలు డిగ్రీ కాలేజీలు జూనియర్ కాలేజీలు గురుకుల పాట శాలలు రెసిడెన్షియల్ పాఠశాలలు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తూపూకారి సత్తయ్య ఇళ్ళందుల వెంకటేష్ కౌన్సిలర్స్ మారం కుమార్ కొండ కనుకయ్య కొండ నర్సయ్య సంఘ నాయకులు గోపు బాలరాజు కనపర్తి సుధాకర్ మైలార ము రాము రామస్వామి గౌడ్ కుంభం రవీందర్ మ్యానా రాజేష్ చేను హేలపతి ఉయ్యాల భూమయ్య మంతెన దుర్గేష్ బర్గుపెల్లి రామస్వామీ లతో పాటుగా పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి ఫూలే 194వ జయంతి వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో 194వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది మహేందర్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త రచయిత్రి అణగారిన వర్గాల మాతృమూర్తి శ్రీమతి సావిత్రిబాయి ఫూలే. విద్య ద్వారానే స్త్రీ జాతి విముక్తి సాధ్యమని బలీయంగా నమ్మి దేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించింది. పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడి కుల వ్యవస్థ పునాదులను పెకలించి శూద్రుల అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాడటం సామాజిక బాధ్యతగా స్వీకరించిన ధీశాలి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్ మరియు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెంట అజయ్ పటేల్ రాష్ట్ర కార్యదర్శి తవుటం సత్యం సిరిసిల్ల టౌన్ ప్రెసిడెంట్ దొంతుల చంద్రం, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు పార్వతి మహేష్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మొగిలి కర్ణాకర్ ఉపాధ్యక్షులు చెట్టుపల్లి నరేష్ సోమిశెట్టి వెంకటేష్ పటేల రాజశేఖర్ బాపురెడ్డి పాల్గొన్నారు.

గోవిందరాజుల స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి (దేవదాస్)

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామి వారిని శుక్రవారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతం పలికారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు గోవింద రాజుల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు.

సీనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఏజీపీగా బాధ్యతలు చేపట్టిన ప్రశాంత్‌కుమార్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ సీనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఏజీపీ గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన బొడ్డు ప్రశాంత్‌కుమార్ ను సీనియర్ సివిల్ జడ్జ్ లక్ష్మణాచారి జూనియర్ సివిల్ జడ్జ్ జ్యోతి ర్మయిలు అభినందిం చారు ఈ కార్యక్రమంలో ఏపీపీ గడ్డం లక్ష్మణ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్ న్యాయవాదులు నేరెళ్ల తిరుమల్‌గౌడ్ విద్యాసాగర్‌రావు రేగుల దేవేందర్ లింగాల నారాయణరావు పురుషోత్తం కిషోర్‌రావు పొత్తూరి అనిల్‌కుమార్ పెంట రాజు నేధురి అభిలాష్ బొడ్డు దేవయ్య కందుల క్రాంతికుమార్ సుజాత అన్నపూర్ణ చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ పర్యటన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కరీంనగర్ పట్టణంలో మెదక్-నిజామాబాద్-అదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ (రిజైన్డ్) పర్యటన వివరాలు.

ఉదయం శాతవాహన యూనివర్సిటీ గ్రౌండ్ మార్నింగ్ వాకర్స్ తో ముఖాముఖి మరియు పట్టణం లోని ఎస్సార్ విద్యా సంస్థల పాఠశాలల, కళాశాలల యాజమాన్యం మరియు స్టాఫ్ ను కలిసి వారికి ఉద్యోగ భద్రత మరియు ఆరోగ్య భద్రత కల్పించడం వంటి అతి ముఖ్యమైన విషయాల ఆవశ్యకతను ప్రస్తావించారు, గవర్నమెంటు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడం లో ముందు వుంటానని తెలియజేయడం జరిగింది.సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ..మహిళా ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను ప్రశంసించడం జరిగింది.

మీ వాడిగా ,మీ కుటుంబ సభ్యుడిగా నన్ను ఆశీర్వదించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో నాకు మొదటి ప్రాధాన్యత ఓట్ వేసి, వేయించి నన్ను ఆశీర్వదించవలసిందిగా కోరడమైనది.ఇట్టి కార్యక్రమంలో ఎస్.ఆర్. పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపల్స్,స్టాఫ్ మరియు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.కరీంనగర్ పట్టణంలోని స్థానిక భగత్ నగర్ అయ్యప్ప స్వామి వెంకటేశ్వర స్వామి శివాలయముల దేవాలయమునకు మొదటి చైర్మన్ గా నియమించబడిన మిత్రులు, సోదరుడు యాగండ్ల అనిల్ కుమార్ గౌడ్ ను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ.అనంతరం అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని..అక్కడ దీక్షలో వున్న అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యాగండ్ల అనిల్ కుమార్ గారు మరియు వారి సభ్యులు, ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర సంబురాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నూతన సంవత్సర వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుండి పోలీసులు, వివిధ రంగాలకు చెందిన అధికారులు, ప్రజలు, పాఠశాల చిన్నారులు, మీడియా ప్రతినిధులు పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా డిసిపిలు, అదనపు డిసిపిలతో కల్సి కేక్ కట్ చేసారు. అనంతరం జోన్లవారిగా పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు ప్రభుత్వ ఉద్యోగ సంఘం నాయకులు, పోలీస్ అధికారుల సంఘం నాయకులు, వివిధ పాఠశాలకు చెందిన విధ్యార్థులు, పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలు, పూల మొక్కలు మిఠాయిలను అందజేసి నూతన సంవత్సర శుకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడతూ ముందుగా అధికారులకు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేస్తూ, తాము అనుకున్న లక్ష్యాలు సాధించాలని, మరింత ఉత్సహంగా విధుల్లో రాణిస్తూ శాంతి భద్రతలను నియంత్రించడంలో అనుక్షణం మరింత శ్రమించాల్సి వుంటుందని. అలాగే ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం కలిగించే రీతిలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ వేడుకల్లో డిసిపిలు రవీందర్రాజ మహేంద్రనాయక్ ,ఏ. ఎస్పీ మనాన్ భట్,అదనపు డిసిపిలు రవి,సురేష్‌తో పాటు ఎసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలతో పాటు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఫిల్టర్ బెడ్ మరమ్మత్తు త్వరగా పనులను ప్రారంభించండి

నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మేయర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఫిల్టర్ బెడ్ మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.
దేశాయిపేటలో బల్దియా నిర్వహిస్తున్న ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను శుక్రవారం మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నీటి శుద్ధీకరణ తీరును నీటి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ లో కలియ తిరిగిన మేయర్ నీరు శుభ్రం చేసే క్రమాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫిల్టర్ బెడ్ లో మరమ్మత్తు పనులు చేపట్టుటకు గాను చేపట్టాల్సి ఉందని కోటి రూపాయలు మంజూరు చేసిన టెండర్ ప ప్రక్రియను వేగవంతం గా పూర్తి చేసి వెంటనే పనులను ప్రారంభించాలని, వేసవి మొదలుకాక ముందు పనులను పూర్తి చేసి నగర ప్రజలకు స్వచ్ఛమైన నిరందించాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ప్రవీణ్ చంద్ర ఈఈ శ్రీనివాస్ డి ఈ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ లో భాగంగా స్టేట్ పవర్ లిఫ్టింగ్ లో 2 బంగారు పతకాలు 1 కాంస్య పతకం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు
సీఎం కప్ లో భాగంగా, ఎల్బీ స్టేడియంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 2వ తేదీ వరకు జరిగిన స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, రెండు బంగారు పతకాలు ఒక కాంస్య పతకం, సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. గెలుపొందిన క్రీడాకారుల్లో 66 కేజీల పురుషుల విభాగంలో మోడెం వంశీకి బంగారు పతకం, 57 కేజీల మహిళల విభాగంలో బట్టు శ్వేత కి బంగారు పతకం, 62 కేజీల విభాగంలో ఎస్కే రేష్మా కి కాంస్య పతకం వచ్చినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్, పరంధామ రెడ్డి రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు, వి మల్లేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి (సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) మరియు పట్టణ ప్రముఖులు, పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు, గాదె మాధవరెడ్డి, మరియు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించడం జరిగింది.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మహిళ ఉపాధ్యాయులకు శాలువ లతో బొకేలతో సన్మానిస్తున్న టి పి సి సి కార్యదర్శి మీసాల ప్రకాష్ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని యాకుపుర రెసిడెన్షియల్ స్కూల్లో సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం మ హిళా ఉపాధ్యాయులకు శాలువలతో బొకేలతో సన్మా నిస్తున్న టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ బాలికల విద్య కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం యావత్ భారతదేశానికి గర్వకారణం అని అన్నారు పాఠశా లల్లో 50 శాతం మహిళా ఉపాధ్యాయులే ఉండడంతో వారికే ప్రాయ నది ఇవ్వాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని అభినందిస్తున్నారని అన్నారు లింగ వివక్ష కుల అసమానతలపై సావిత్రిబాయి పూలు చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఆమె ఆశయాలు సాధించేందుకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోవాలని అన్నారు అణిచివేతకు గురైన వర్గాలకు న్యాయం దక్కేందుకు సావిత్రిబాయి తన జీవితాన్ని అర్పించారు అని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాషాపాక సదానందం సందేల లాజర్ వరయోగుల శ్రీనివాస్ యాకుపుర రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ జి రామ్మోహన్ వైస్ ప్రిన్సిపల్ బి మధు మహిళా ఉపాధ్యాయులు భవాని రాజమణి శిరీష సరళ ప్రియాంక రాజేశ్వరి రమ రాణి సమ్మక్క మహేశ్వరి కృష్ణవేణి కాంగ్రెస్ నాయకులు ఎర్రం కమల్ గుల్లపల్లి రామకృష్ణ గూడ శారద నయీమ గూడ లావణ్య జహీరా ఫర్జానా కొమ్ము అమర్ పోలేపాక యాకూబ్ దౌడు నాగరాజ్ వాడపల్లి రవి శ్యామల మార్క్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రముఖులతో కలిసి సంఘ సంస్కర్త సావిత్రి భాయికి నివాళి

ఎంపీ రవిచంద్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, రాజ్యసభ మాజీ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డితో కలిసి స్త్రీఅభ్యుదయవాది, గొప్ప సంస్కర్త,స్త్రీవిద్య,అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరవనిత సావిత్రి భాయిపూలేకు ఘనంగా నివాళులర్పించారు. సావిత్రి భాయి 194వ జయంతి సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ ఎంపీ చంద్రశేఖర్ రెడ్డి, సాహిత్య అకాడమీ మాజీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఆమె చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి స్త్రీవిద్యా వ్యాప్తికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్,కోతి కిశోర్ గౌడ్,తుంగబాలు,గాంధీ నాయక్ తదితరులు పాల్గొని సావిత్రి భాయి చిత్రపటానికి పూలువేసి నివాళు లర్పించారు.

సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఘన నివాళి ఘటించిన మంత్రి కొండా సురేఖ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మహిళా సాధికారతకు పర్యాయపదం సావిత్రీబాయి పూలే అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. నేడు సావిత్రీబాయి పూలే 194వ జయంతిని పురస్కరిం చుకుని మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని వారి నివాసంలో పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. మహిళల పై తీవ్ర అణచివేత, వివక్ష కొనసాగుతున్న ఆ కాలంలోనే మహిళలకు విద్య కోసం, స్త్రీజాతి విముక్తి కోసం పోరాడి ధీరవనితగా సావిత్రీబాయి పూలే ఖ్యాతిగ డించారని మంత్రి అన్నారు. అనాథ పిల్లలు, స్త్రీలకు శరణాలయాలు, ఆశ్రమాలు నెలకొల్పడంతో పాటు సాంఘిక దురాచారాల నిర్మూలనకు, సమాజ ఉద్ధర ణకు తన జీవితాన్ని అర్పించిన త్యాగశీలిగా ఈ ప్రపం చం సావిత్రీబాయి పూలేని సదా గుండెల్లో పెట్టుకుం టుందని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు స్వేచ్ఛ లభిస్తే ఈ ప్రపంచానికి బానిసత్వం నుండి విముక్తి లభించినట్టేనని భావించిన కాంగ్రెస్ పార్టీ ఆది నుండి వారికి సమాన అవకాశాలు, సాంఘిక, ఆర్థిక, రాజ కీయ హక్కులను కల్పించేందుకు కట్టుదిట్టమైన కార్యాచరణను అమలు చేస్తున్నదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవలంబించిన విధానాలే నేడు స్త్రీలు అన్ని రంగాల్లో రాణించేందుకు భూమికను ఏర్పరిచాయని స్పష్టం చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల స్వయం సాధికారత దిశగా అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతిని తెలంగాణ రాష్ట్రంలో మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరపాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించడం పట్ల మంత్రి సురేఖ హర్షం వ్యక్తం చేశారు. స్త్రీవాదం పట్ల, మహిళల అభ్యున్నతి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికికున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని అన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పులే జయంతి వేడుకలను నివాళులర్పించిన ఉపాధ్యాయుల బృందం

కారేపల్లి నీలగిరి వార్త ప్రతినిధి సుమంత్

కారేపల్లి మండలం రేలకాయలపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులైన ఎన్ శ్రీనివాసరావు ఉపాధ్యాయ సిబ్బంది సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులైన ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే గారు గొప్ప సంఘసంస్కర్త మేధావి రచయిత్రి భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని పేర్కొన్నారు అదేవిధంగా సావిత్రిబాయి పూలే తొమ్మిదో ఏటనే జ్యోతిరావు పూలే గారితో వివాహం జరిగింది అప్పటికి ఆమె నిరక్షరాస్యురాలు తన భర్త గారైన జ్యోతిరావు పూలే గారే తనే దగ్గర ఉండి తన గురు వుగా తనకు విద్యాభ్యాసం చేశారు తను నేర్చుకున్న విద్య వృధా కావడం ఇష్టం లేని సావిత్రిభాయి పూలే తన లాగే అందరు మహిళలు చదువుకోవాలని తన భర్త గారి సహకారంతో 1948 జనవరి ఒకటో తేదీన దేశంలోనే తొలి బాలిక పాఠశాలను స్థాపించడం జరి గింది ఈ పాఠశాలకు బోధనకు వెళ్లే క్రమంలో అగ్రకు లాల వాళ్లతో చాలా వేధింపులకు గురవడం జరిగిం దని అవన్నీ తట్టుకొని తను బాలిక మహిళా విద్యాభ్యా సానికి అహర్నిశలు కృషి చేశారు. అలాంటి సావిత్రి భాయి పూలే జీవితం మనందరికీ ఆదర్శమని వారి దంపతుల జీవితాన్ని ఆదర్శం తీసుకొని మనం కూడా కష్టపడి జీవితంలో పైకి ఎదగాలని ప్రధానోపద్యా యులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి. భిక్ష, బి. వెంకటేష్, జి. సక్రాం, డి.వీరన్న సిహెచ్. వెంకటేశ్వర్లు, ఎం. రాంబాబు, డిప్యూటీ వార్డెన్ బి. వెంకటేశ్వర్లు మహిళా ఉపాధ్యా యురాలైన డి.తార, ఉషారాణి శ్రావణ కుమారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సావిత్రి భాయి పూలే వేషధారి అయిన 10వ తరగతి విద్యార్థి ఏం. జస్వంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జర్నలిస్ట్ అశోక్ కుమారుడి షణ్ముఖ ప్రథమ బర్త్డే వేడుకల్లో పాల్గొని. చిన్నారిని ఆశీర్వదించిన. గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

తెలంగాణ బయో డైవర్సిటి బోర్డు నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా

డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ బయో డైవర్సిటి బోర్డ్ నూతన క్యాలెండర్ ను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పిసిసిఎఫ్(హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం.డోబ్రియాల్, తెలంగాణ బయోడైవర్సిటి బోర్డు ఛైర్మన్ కాళిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇరుముడి కట్టు... శబరిమలకు..

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

41 రోజులు అత్యంత భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో అయ్యప్ప స్వామి మండల దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమలకు వెళ్లే కార్యక్రమంఅత్యంతఘనంగానిర్వహించారు. గురువారం రంగసాయిపేట లోని వడ్లవాడలో గల రామలింగేశ్వర ఆలయం వద్ద వేద పండితులు వేలిదే ప్రదీప్ శర్మ ఇరుముడి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్య చికెన్ సెంటర్ యజమాని కొండ్రెడ్డి నవీన్ రెడ్డి తో పాటు మరికొందరు ఈ ఇరుముడి ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా అయ్యప్ప స్వా ముల కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు. అనంతరం ఇరుముడి కట్టు కున్న అయ్యప్ప స్వాములుఅయ్యప్పదర్శనంకోసంశబరిమలకు బయలుదేరారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భారత మాజీ ప్రధాని దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివని వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ బాధ్యులు కొనియాడారు. శు క్రవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని అర్థశాస్త్ర విభాగంలో వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షులు ఆచార్య బి సురేష్ లాల్ అధ్యక్షతన దివంగత మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మౌనం పాటించారు. మన్మోహన్ సింగ్ భారత దేశానికి గొప్ప దార్శనికుడని, అయన ప్రవేశ పెట్టిన సరళీకృత ఆర్థిక విధానాలు,సంస్కరణలతో భారత దేశాన్ని పరుగులు పెట్టించిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని సోసైటీ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మొహమ్మద్ సిరాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి శ్రీపాద సుధాకర్ రావు, కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,బాధ్యులు ఆచార్య కొక్కొండ విజయబాబు, ఘంటా రామిరెడ్డి,డాక్టర్ రవికుమార్ ఆచార్య, శనిగరపు రాజ్ మోహన్, డాక్టర్ అనితా రెడ్డి,సిద్దోజు విద్యాసాగర్, సాగంటి మంజుల, పగడాల సరళ, బిట్టవరం శ్రీమన్నారాయణ,,మైస ఎర్రన్న, డాక్టర్ సుద్దాల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 3...

తెలంగాణ వర్కింగ్ జర్న లిస్టుల వీండ్లయ్యా అక్రిడేషన్ల జారీపై నివేదిక సంసవాచాం పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందజేసిన మీడియాఅకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్..

ఏఎంసి కాలనీలో మాల మహానాడు మీటింగ్

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

మాల మహానాడు ఆధ్వర్యంలో స్థానిక ఏం సి కాలనీలో మీటింగు జరిగింది, ఈ సమావేశానికి భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ హాజరై మాట్లాడుతూ ఇల్లు లేని నిరుద్యోగులకి ఈ గవర్నమెంట్లు గత 30 సంవత్సరాలుగా ఇల్లు లేకుండా జీవించే ఈ దళితుల కష్టాలు ఎప్పుడు తీరతాయి, గత పది సంవత్సరాల లో డబల్ బెడ్ రూమ్ ఇస్తారని చెప్పి ఎదురుచూస్తూ ఈన్ని సంవత్సరాలు దాటిన తర్వాత ఈ గవర్నమెంట్ లోనైనా ఇల్లు వస్తదని ఎదురుచూస్తూ కాలక్షేపం చేస్తున్న, ఈ దళితులు మొర ఆలకించేది ఎవరు ఇల్లు లేని ఈ దళిత పేదల గోస పట్టించుకునే నాధుడే కరువయ్యాడు, ఇంకా డబల్ బెడ్ రూములు కట్టేది లేదని ఈ అభాగ్యులకు ఇల్లు రావని ఆయన ఆవేదన వ్యక్త పరిచారు, గత ప్రభుత్వంలో ఇల్లు రాక ఇబ్బంది పడుతున్న ఈ దళితులకి ఈ ప్రభుత్వం లోనైనా దళిత పేదల కు ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఎదురుచూపు చూస్తూ ఆశలు పెట్టుకున్న వారందరికీ కన్నీరే మిగిలిందని, భద్రాచలంలో డబుల్ బెడ్ రూములు ఎప్పుడు కడతారు ఈ నిరుపేదలకు ఎప్పుడు ఇల్లు ఇస్తారని చెప్పి ఆయన ఆవేశం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ప్రమీల రాజు, బర్ల రామకృష్ణ, సుజాత, కనకరాజు, మేరీ, శ్యాము సాగర్, శాంతి,ఏసు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు పట్టుకొన్న ముదిగొండ పోలీసులు

13 ఫోన్లు,రూ.2లక్షల విలువ,బాధితులకు అప్పగింత.

సంతోషం వ్యక్తం చేసిన బాధితులు.

బాధ్యతగా విధులు నిర్వర్తించిన ఎస్సై,నరేష్, కానిస్టేబుల్ శ్రీను అభినందించిన సి ఐ మురళి.

ముదిగొండ నీలగిరి వార్త జనవరి 3.

పోగొట్టుకున్న మొబైల్ ను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూ.2లక్షల విలువైన ఫోన్లు ను బాధ్యతగా కనిపెట్టి పట్టుకొని భాధితులకు ముదిగొండ సి ఐ మురళి, ఎస్సై నరేష్ సిబ్బందితో కలసి అందజేశారు.ముదిగొండ మండలంలో పలు గ్రామాల్లో కొంతమంది పనుల నిమిత్తం వెళ్తూ పోగొట్టుకున్న ఫోన్లను ఆధునిక సాంకేతికత ద్వారా తిరిగి భాదితులకు అందజేశారు. ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల పిర్యాదు అందిన వెంటనే సి ఐ మురళి ఆదేశాలతో ఎస్సై నరేష్, కానిస్టేబుల్ శ్రీను,కోటేశ్వరరావు వారి వివరాలను సేకరించి వెబ్సైట్లో లో పొందుపరిచి దాని యొక్క లోకేషన్ ఆధారంగా కనిపెట్టి భాధితులకు ఫోన్లు ఆందజేయటం జరిగిందని సిఐ తెలిపారు.ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటె పోలీసు స్టేషన్ సంప్రదించి పిర్యాదు చేస్తే పోయిన ఫోన్ సిఈఐఆర్ యాప్ ద్వారా కనిపెట్టవచ్చునని సిఐ మురళి తెలిపారు. బాధ్యతగా విధులు నిర్వహించిన ఎస్సై నరేష్, కానిస్టేబుల్ శ్రీను,కోటేశ్వరరావు సిఐ అభినందించారు. పోయిన ఫోన్లు దొరకవని అనుకున్న మాకు ముదిగొండ పోలీసులు చొరవ తీసుకొని పోయిన ఫోన్లను తిరిగి పట్టుకొని అప్పగించినందుకు బాధితులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ విద్యాసంస్థలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం అయింది

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 3.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిం ఖమ్మం జిల్లా కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా రంగ సంస్థలలో నాసిరకం, నాసిరకం సరుకులు వాడటం మూలంగా విద్యార్థులు అస్వస్థతకు , ఫుడ్ పాయిజన్లకు గురవుతున్నారని. మధ్య దళారులకు కాంట్రాక్టులు ఇవ్వడం మూలంగా నాసిరకం వంట సరుకులు సరఫరా చేయడంతో విద్యార్థులు ప్రాణాలను కోల్పోతున్నారని. పదేండ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి నిర్బంధం కొనసాగించిందని. ఫలితంగా ఆ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారని . కాంగ్రెస్ కూడా గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను అనుసరిస్తుందని, ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఇప్పటివరకు విద్యారంగంలో మౌలిక వసతులు కూడా కల్పించలేక పోయిందని. ప్రభుత్వ విద్యా సంస్థలలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థుల అవస్థలు పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో, గురుకులాల్లో, కేజీబీవి, మోడల్ స్కూల్ హాస్టల్ ,సంక్షేమ హాస్టల్స్ లో అస్వస్థతకు గురై మృతి చెందిన బాధ్యత కుటుంబాలకి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలని డిమాండ్ ప్రభుత్వ విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని వారు అన్నారు. లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంల నాయకులు రవికుమార్, సాగర్ భాను సంపత్ పాల్గొన్నారువినతి పత్రం అందజేసిన (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం) ఖమ్మం జిల్లా కమిటీ.
ప్రభుత్వ విద్యా సంస్థలలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థుల అవస్థలు పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో, గురుకులాల్లో, కేజీబీవి, మోడల్ స్కూల్ హాస్టల్ ,సంక్షేమ హాస్టల్స్ లో అస్వస్థతకు గురై మృతి చెందిన బాధ్యత కుటుంబాలకి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని. ప్రభుత్వ విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని వారు అన్నారు. లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో నాయకులు రవికుమార్, సాగర్ భాను సంపత్ పాల్గొన్నారు,

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేయాలి

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం: నీలగిరి వార్తా బ్యూరో జనవరి 3

సంక్రాంతి లోపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం అర్బన్ మండలంలోని మల్లెమడు గులో 84, కూసుమంచి మండలం దుబ్బ తండ (ఎర్రగడ్డ తండ)లో 29, నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెం లో 18, మొత్తం 131 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, వీటిని పేదలలో నిరుపేదలను ఎంపిక చేసి వారికి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.
పాలేరు అసెంబ్లీ పరిధిలో 209 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఇండ్లకు కూడా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి ఆ ఇండ్లు వారికి కేటాయించాలని, మిగిలిన పనులు చేసేందుకు ప్రణాళికలు, అవసరమైన నిధుల నివేదిక తయారు చేయాలని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోతే ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని సందేశం బలంగా వెళ్లాలని మంత్రి అధికారులకు సూచించారు.
ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న 13 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన ముదిగొండ ఇన్స్పెక్టర్

ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరో జనవరి 3

పోగొట్టుకున్న 13 మొబైల్ ఫోన్లను సి ఈ ఐ ఆర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు ముదిగొండ ఇన్స్పెక్టర్ మురళీ తెలిపారు.బాధితులు పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను సి ఈ ఐ రా ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన సైబర్ సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో ముదిగొండ పోలీస్ స్టేషన్ లోయజ మానులకు ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా అప్పగించారు.
ఈ సందర్భంగా ముదిగొండ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు రెండు లక్షల విలువ గల 13 ఫోన్లను బ్లాక్ చేసి,వాటిని ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగిం చినట్లు తెలిపారు.ఒక్కొక్క మొబైల్ ఫోన్ లక్ష యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమా చారం తెలుసుకోవాలన్న.. నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించు కుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకం పేగా వ్యవహరించిన ఎస్సై నరేష్, కానిస్టేబుల్ శ్రీను,కోటేశ్వరరావు సిఐ అభినందించారు.

మామిడి రైతుల అవగాహన సదస్సు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మామిడిలో ఎగుమతి కొరకు అవలంబించవలసిన యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం.జిల్లాలోని వర్ధన్నపేట మండలం దమ్మన్న పేట రైతు వేదికలో శు క్రవారం హార్టి కల్చర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మామిడి రైతుల అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని మామిడి ఎగుమతులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను అదేశించడమైనది.
మామిడి ఎగుమతులకు కావలసిన అవగాహన అంశాలను పవర్ ప్రెజెంటేషన్ ద్వారా %ఎతీ% జ్యోతి సైంటిస్, మామిడి రైతులకు వ్యాపారస్తులకు, వివరించడమైనది.శు క్రవారం దమ్మన్నపేట, వర్ధన్నపేట మండలం రైతు వేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి మిషన్ లో భాగంగా మామిడిలో నాణ్యత ప్రమాణాలు పెంచడానికి మరియు పూత పిందె సమయంలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల పైన రైతు సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ముందస్తు చర్యలు నిమిత్తం ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని, కూరగాయలు పండుచుటకు చిన్న సన్నకారు రైతులకు డ్రిప్ ఇరిగేషన్ కు దరఖాస్తు చేసినట్లు అయితే యూనిట్ సరఫరా చేయుటకు చిన్న సన్నకారు రైతుకు 90%,పెద్ద రైతులకు 80% ఎస్సీ ఎస్టీ లకు 100% జీఎస్టీ లేకుండా సబ్సిడీ వర్తిస్తుందని ఉత్సాహవంతులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.
మిరప పత్తి మామిడి పంటలలో రైతులకు మార్కెటింగ్ సమయంలో జరిగే అటువంటి అసౌకర్యాల గురించి ఎగుమతి చేసుకోవడానికి పాటించవలసిన నాణ్యత ప్రమాణాలు ఏ విధంగా పెంపొందించాలో ఇలాంటి అవగాహన సదస్సులు వివిధ పంటల్లో ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల, సమన్వయంతో రైతులకు అవగాహన కల్పించాలని, వరంగల్ ప్రాంతా రైతులకు మార్కెట్లో మంచి ధర వచ్చే విధంగా మెలుకులు నేర్పించాలని మామిడి మార్కెటింగ్ సంబంధించినటువంటి అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని రైతులకు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రాయపర్తి పర్వతగిరి వర్ధన్నపేట మండలాల్లో గల మామిడి సాగు చేసే సుమారు రెండు వందల మంది రైతులతో మామిడి పంటపైన ఎన్ఐపిహెచ్ఎం శాస్త్రవేత్త డాక్టర్ జ్యోతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చీడపీడల గురించి అదేవిధంగా రైతులకు వచ్చినటువంటి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.
ఆపేడా హైదరాబాద్ నుండి వచ్చిన శాస్త్రవేత్త డి స్వామి వరంగల్ ప్రాంతం నుంచి నుండి మామిడి విదేశాలకు ఎగుమతి చేయడానికి ఆచరించవలసినటువంటి పద్ధతులను, దానికి సంబంధించి నటువంటి పథకాల గురించి రైతులకు వివరించడం జరిగింది.
చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రసిడెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మామిడి కోత సమయంలో కూడా ఇలాంటి మీటింగ్ పెట్టి రైతులు పడుతున్నటువంటి ఇబ్బందులపై చర్చించి మా వంతుగా ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో తెలియపరచడం మంచి ఆలోచన అని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి వరంగల్ రాకేష్ మాట్లాడుతూ ప్రస్తుతం పూత పింద దశలో అవలంబించవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి విజయకుమార్ ఉద్యాన అధికారులు తిరుపతి తరుణ్ మామిడి సాంబయ్య అమర్ మరి గ్రామ పెద్దలు రైతులుపాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు డాక్టర్ రాకేష్ తిరుపతి తరుణ్ నాయక్, అగ్రికల్చర్ ఏ. ఇ విజయ్ కుమార్ ,డిపి స్వామి సీనియర్ బిజినెస్ ఆర్గనైజర్, ఏఎంసీ సెక్రెటరీ నిర్మల, ఫ్రూట్ సెక్షన్ సెక్రటరీ వెల్ది సాంబయ్య, రైతుకు వ్యాపార వేత్తలు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విస్తృత పర్యటన

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 3

జిల్లా పర్యటన సందర్భంగా సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామం నుండి బృందావనం వరకు ఆర్%డ%బి నిధులతో 2 కోట్ల వ్యయంతో మూడు కిలోమీటర్ల వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..... ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ముందు ఉంది అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి ఉందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు.
కొత్తగూడెం శ్రీ రామచంద్ర కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ...
ప్రతి సంవత్సరం జనవరి మూడో తారీఖున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం లో భాగంగా 657 కోట్ల రూపాయలు ఖర్చుతో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించామన్నారు.
అనంతరం పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామంలో 1 కోటి 70లక్షల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి కు మంత్రి శంకుస్థాపన చేశారు. పాల్వంచ బైపాస్ రోడ్డుకు కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి సీతారాంపట్నం నుండి పాండురంగాపురం గ్రామం వరకు 10 కోట్ల రూపాయల వ్యయం తో పాండురంగాపురం బ్రిడ్జి వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశార్లు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,ఐటీడీఏ పీవో రాహుల్ , ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

న్యూ లక్ష్మీపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ముదిగొండ నీలగిరి వార్త జనవరి 3.

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం ఉదయం 09:00 గం లకు గ్రామ పంచాయితీ కార్యాలయం నందు శరత్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం,స్పెషల్ క్యాంప్ నిర్వహించారు.క్యాంప్ సిబ్బంది కో ఆర్డినేటర్ కే.దేవేందర్, క్యాంప్ కౌన్సిలర్ శ్రీనివాస్,సింధు,పాషా కంటి రోగాలకు సంబంధించిన కంటి పరీక్షలు చేసి, కంటి పొరలు ఉంటే వాటికి తర్వాత ఉచిత ఆపరేషన్ లు కూడా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ డేగల సురేష్, మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య,సమాజ సేవకులు ఖాసీం బాబు,యూత్ నాయకులు బట్టు బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ముదిగొండ నీలగిరి వార్త జనవరి 3.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిఘనంగా నిర్వహించారు. ముదిగొండ కళాశాల ప్రిన్సిపాల్ వాసిరెడ్డిశ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పిసుధాకర్ మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వాసిరెడ్డి శ్రీనివాస్ సుధాకర్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే మహిళ లోకానికి ఆదర్శరాలని మహిళలందరూ సమాన హక్కుల కోసం అక్షర విజ్ఞానాన్ని ఇచ్చిన మొట్టమొదటి వ్యక్తిగా సావిత్రిబాయి పూలే ఈ దేశం మొట్టమొదటిఉపాధ్యాయురాలుగా మహిళలు తమను స్ఫూర్తిగా తీసుకొని మహిళలపై జరుగుతున్న దాడులుని అత్యాచారాలని ప్రతిఘటించాలని మహిళలోకమంతా ఐక్యతతోటి ఈ దుర్మార్గ వ్యవస్థని పతనం చేసే అంతవరకు పోరాడాలని తమ చదువుకు పోతున్న సమయంలో పెద్దన్నదారులు అనేక చిత్రహింసలు కురిచేసిన అవమానాలు పడ్డ తమ అనుకున్నది సాధించే వరకు అనేక దాడుల్ని ఎదిరించి నిలబడ్డారని సావిత్రిబాయి పూలే ఈ దేశ ఉపాధ్యాయులకే వెన్నెతెచ్చిన వ్యక్తురాలుగా సావిత్రిబాయి పూలే ఉందని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో. కళాశాల ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు కార్యదర్శి మధు నాయక్. నాగ చైతన్య, నాయకులు .బంక భాను. మనోజ్, శ్రీ చరణ్, పండు నాగరాజు, స్వాతి రేష్మ మన్యశ్రీ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

పునఃశ్చరణ తరగతులను ప్రాంభించిన అదనపు డీసీపీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఎంపిక చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందికి మడికొండ లోని సిటీ పోలీస్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసిన రెండు రోజుల పునఃశ్చరణ శిక్షణ తరగతులను అదనపు డీసీపీ రవి ప్రారంభించారు. శిక్షణ భాగంగా సిబ్బందికి శారీరక వ్యాయామం తో పాటు శాంతి భద్రతల పరిరక్షణకై నిర్వహించాల్సిన విధులపై శిక్షణ అందజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో సిటీసి వైస్ ప్రిన్సిపల్ రమణ బాబు, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, మంగీలాల్, ఆర్ఐ ఉదయ భాస్కర్, సబ్ ఇన్స్ స్పెక్టర్,లలితతో పాటు ఇండోర్,అవుట్ డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

పేపర్ బాయ్‌ని అభినందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పేపర్ బాయ్ రక్షిత్ పుట్టినరోజు సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి విద్యార్థికి శు భాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదయం 5 గంటలకు లేచి ఓ వైపు పేపర్ బాయ్ గా పని చేస్తూ మరోవైపు వడ్డేపల్లి ప్రభుత్వ పాఠశాలలో 7 వతరగతి చదువుతూ విద్యలో రాణిస్తున్న రక్షిత్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభినందించారు. చిన్న వయసులోనే ఇంటింటికి పేపర్ వేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న రక్షిత్ పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శనీయమని అన్నారు. ఇలాగే కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థి రక్షిత్ పుట్టినరోజు సందర్భంగా నూతన వస్త్రాలు, పుస్తకాలు కొనుగోలు చేసుకోమని కొంత నగదును ఎమ్మెల్యే బహుమతిగా అందజేశారు.